


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 17 నవంబర్ 2024 13 పేజీలు


### గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు



- 34 కేంద్రాలలో 10 వేల 656 మంది
- 17న రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ
- జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ బి సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కో-ఆర్డినేటర్లకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. గ్రూప్ 3 పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో-ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)



### జగిత్యాల హొటల్లు..

# రోగాలకు రహదారులు



- శుచి శుభ్రత అసలే లేదు
- తినే వంటకాలలో పురుగులు
- ఆందోళనలో కష్టమర్లు
- పట్టించుకోని అధికారులు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో హొటల్లు రోగాలకు రహదారులుగా మారాయి. జిల్లా కేంద్రానికి నిత్యం ఆయా పనుల నిమిత్తం ప్రజలు వచ్చి పోతుంటారు. ఇంటి వద్ద అల్పాహారం, భోజనం చేసే సమయం లేక హడావుడిగా పనులు చేసుకుని ఆకలి తీర్చుకోవడానికి టిఫిన్ సెంటర్లు, హొటల్లపై ఆదారపడుతుంటారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని దాదాపు అన్ని హొటల్లు నిత్యం కష్టమర్ల రద్దీతో కళకళలాడు తుంటాయి. అయితే ఆయా టిఫిన్ సెంటర్లు, హొటల్ల నిర్వాహకులు శుచి శుభ్రత ను పూర్తిగా మరిచిపోయారు. కొన్ని హొటల్లలో తాము పెట్టిందే టిఫిన్, తాము వడ్డించిందే భోజనం అన్న చందంగా వ్యవహరిస్తూ వినియోగదారులకు నాసి రకపు సరుకులతో చేసిన అల్పాహారం, భోజనం వడ్డిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. 2లో

### ప్రజలందరూ సమగ్ర కుటుంబ

# సర్వేకు సహకరించాలి

- కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**సూర్య మల్యాల..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలందరూ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు ప్రముఖ పుణ్యక్షేత్రంకొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి (మిగతా 2లో)

### ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం

# అందించేలా కృషి

2లో



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

### మార్కెట్ తో పోటీపడాలి..

# వృద్ధిలోకి రావాలి

- 66 లక్షల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ ఇస్తున్నాము
- నెరవేరిన 30 ఏండ్ల యార్న్ బ్యాంక్ కల
- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములతో సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామాయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

2లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**



# గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

*(మొదటి పేజీ తరువాయి)*

తెలిపారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బందినీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు, పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 10 వేల 656 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, వీరి కోసం 34 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్కు అప్పగించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు.బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలిడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని సూచించారు.

# ప్రజలందరూ సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే సత్యంతో కలిసి దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమగ్ర సర్వే వస్తున్న సిబ్బంది కి ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించి వివరాలు తెలిపాలని అన్నారు సమగ్ర కుటుంబ సర్వే పై ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నాయి అటువంటి కి ప్రజలు నమ్మవద్దని అన్నారు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరడంలో రాబోయే రోజుల్లో సర్వే ఎంతో గాను ఉపయోగపడుతుందన్నారుఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ మండల దొంగ ఆనంద రెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి ముత్యం పేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఏఎంసీ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి కంచర్ల లక్ష్మణ్ చారి ముత్యాల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి .

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు.మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే, దయాగ్నొస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టీబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు.102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి ముందస్తుగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్.సి.డి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని, ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ఎం.ఎల్.హెచ్.పిలు ఎన్.సి.డి సర్వే తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే రోగులకు దయాగ్నొస్టిక్ హబ్, వైద్య పరీక్షలు నిర్వహించి తొలి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందని దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. దయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రులలో పాలేటివ్ కేర్ కింద అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందించాలని అన్నారు. టీబీ కేసుల నియంత్రణ అంశంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల హొటల్లు ...

# రోగాలకు రహదారులు

**సూర్య జగిత్యాల**

మార్కెట్లో విక్రయాలు ముగించుకుని తిరిగి వెళ్లే కూరగాయల వ్యాపారుల వద్ద మిగిలిపోయిన వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తుంటారు. కూరలు వండటం కోసం ఉపయోగించే నూనెల దగ్గరి నుండి మొదలుకొని ఎంత వీలైతే అంత నాసిరకపు వస్తువులతో టిఫిన్లు, కూరలు వండి కష్టమర్లకు అంటగడుతుంటారు. కిచెన్, హోటల్ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాల్సి ఉండగా ఉన్నవారితోనే శుభ్రం చేయించే ప్రయత్నం చేస్తుంటారు. రోజంతా హోటల్లలో పని చేసే సిబ్బంది అలసిపోయి శుచి శుభ్రత పై అంతగా దృష్టి పెట్టరు. దీంతో కిచెన్, పరిసర ప్రాంతాలు దుర్గంధ భరితంగా మారుతుంటాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఇడ్లీల్లో జెర్రులు, బొద్దింకలు**

జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్త సమీపంలో గల ఓ ఉడిపి హోటల్ లో గత నెల ఓ మహిళా కస్టమర్ కు ఇడ్లీలో జెర్రి కనిపించింది. బాధిత కుటుంబ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు హోటల్ ను సీజ్ చేశారు. అయితే మూడు రోజులకే మళ్ళీ హోటల్ యాదావిధిగా తెరుచుకోవడం పట్ల ఆంతర్యం ఏమిటో అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం కొత్త బస్టాండ్ ఔట్ గేట్ సమీపంలోని ఓ టిఫిన్ సెంటర్ లో ఇడ్లీలో బొద్దింక కనిపించగా కంగు తిన్న కస్టమర్ హోటల్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగాడు. సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కూడా అయ్యింది. అయితే సంబంధిత అధికారులు ఎప్పుడు వచ్చారో ఎప్పుడు వెళ్ళారో తెలియదు కాని మరుసటి రోజు నుండే టిఫిన్ సెంటర్ ఎప్పటిలాగే నడుస్తుంది. ఈ రెండు సంఘటనలు చేసిన ప్రజలు హోటల్లలో ఇడ్లీలు తినాలంటేనే జంకుతున్నారు.

**భోజనంలో ఇనుప తీగ**

జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్త సమీపంలోని ఓ భోజన శాలలో గత వారం రోజుల క్రితం ఓ కస్టమర్ భోజనం చేస్తుండగా అందులో ఇనుప తీగ కనిపించింది. దీనిపై హోటల్ నిర్వాహకులను నిలదీయగా నీ దిక్కున్న చోట చెప్పుకో మాకు జరిగేది ఏమి లేదని బాహాటంగానే పేర్కొనడం గమనార్హం. అయితే జగిత్యాలలోని హోటల్లలో ఇన్ని సంఘటనలు జరుగుతున్నా అధికారులు నామమాత్రపు జరిమానాలు విధించి వారు మాత్రం జేబులు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు జగిత్యాల హోటల్లపై దృష్టి సారించి శుచి శుభ్రత పాటించని హోటల్లపై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.



# మార్కెట్ తో పోటీపడాలి.. వృద్ధిలోకి రావాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీ పడాలి.. మరింత వృద్ధిలోకి రావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్థితిగతులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో యజమానులు, ఆసాములతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టెస్కో జీఎం అశోక్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్వీ ఎం కు సంబంధించి 66 లక్షల మీటర్ల క్లాత్ ఆర్డర్ ఇవ్వనున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలకు కావాల్సిన క్లాత్ ఆర్డర్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. మహిళా సంఘాల బాధ్యులకుఏడాదికి రెండు చీరలు ఇవ్వనున్నామని తెలిపారు. వీటికి సంబం ధించిన డిజైన్లు పూర్తి అయ్యాయని, త్వరలో వాటికి అవసరమైన ఆర్డర్లు ఇస్తానని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం యార్న్ బ్యాంక్ ఏర్పాటుకు రూ. 50 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. 80 శాతం క్రెడిట్ పై యార్న్ అందజేస్తామని, టెస్కో ఆధ్వర్యంలో క్లాత్ సేకరిస్తా మని తెలిపారు. కాటన్ వస్త్ర పరిశ్రమకు సహకారం అందిస్తామని, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. విద్యుత్ సబ్సిడీ అంశం కూడా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి తో చర్చిస్తామని ప్రకటించారు. సిరిసిల్లలో నిలిచిపోయిన పద్మశాలి భవనం పూర్తి చేసే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని స్పష్టం చేశారు. అన్ని పనులు ముందుకు సాగుతాయని పేర్కొన్నారు.

**-మనోధైర్యంతో ముందుకుసాగాలి**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన కార్మికులు మనోధైర్యంతో ముందుకుసాగాలని విప్ పేర్కొన్నారు. పరిశ్రమను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు.

**-ఈ నెల 20 వ తేదీన సీఎం రాక**

ఈ నెల 20 వ తేదీన మధ్యాహ్నం 12.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో సభ ఉంటుందని తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, పలు పనులు ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

**-ఆధునికత వైపు వెళ్లాలి**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ లో వస్తున్న ఆధునికత వైపు ముందుకు వెళ్లాలని చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 6 నెలల వరకు ఉపాధి కల్పించే ఒడుకు ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. మిగిత రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ లో ఉపాధి పొందేలా ఆలోచన చేయాలని కోరారు. త్వరలో హోల్ సేల్ వ్యాపారులతో మీటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. వారికి అవసరమైన క్లాత్ విషయమై చర్చిస్తామని ప్రకటించారు. యార్న్ బ్యాంక్ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వస్త్ర పరిశ్రమకు చెందిన రూ. 150 నుంచి 200 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేశామని, యార్న్ సబ్సిడీ కూడా విడుదల చేస్తున్నామని వివరించారు. మిగితా అన్ని సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, టెస్కో జీఎం అశోక్ రావు, హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తో విచ్చేస్తున్న సీఎం పర్యనటను స్వాగతించాలి

## - మంత్రి పొన్నం ప్రభాకర్ - కార్తీకమాసం సందర్భంగా రాజన్నకు ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

వేములవాడ రాజరాజేశ్వర స్వామిని శనివారం రాష్ట్ర బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి  పొన్నం దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ కార్తీక మాసం సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 20న రాజన్న దర్శనం కోసం వేములవాడ వస్తున్నారని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు, టెక్స్ టైల్స్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ధనిక రాష్ట్రముగ ఉండేమేము అధికారంలోకి వచ్చే నాటికి అప్పుల్లో ఉందన్నారు. లక్ష రుణమాఫీకి ఆరు కిస్తీల్లో గత



ప్రభుత్వం చేసిందని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన అనంతరం రూ. 2 లక్షలు రుణ మాఫీ చేసామని పేర్కొన్నారు.రూ. 2 లక్షల కు పైగా ఉన్న వారికి మాఫీ చేస్తామనోజ్ ధాన్యం కొను గోళ్లలో రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామ న్నారు.మిల్లర్లు రూ. 20 కోట్లు ధాన్యం డబ్బు కట్టకుండ ఉన్నారని, అలాంటి వారికి ధాన్యం ఇవ్వడం లేదన్నారు. అలాంటి వారికి కమర్షియల్ వ్యాపారానికి  ఇబ్బంది మిల్లర్లు డబ్బులు కట్టాలని, రైతులకు ఇబ్బంది కలిగించోద్దన్నారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నాము భవిష్యత్ లో రైతులు సన్న ధాన్యం సాగుంచేయా లని, మెస్ చార్జీలు కాస్మో టిక్ చార్జీలు పెంచా మని, 19 వరంగల్ సభకు ముఖ్యమంత్రి, క్యాబినెట్ రాష్ట్ర నాయకులు వస్తున్నారన్నారు. మహబూబ్ నగర్‌లో రైతు సదస్సు, హైదారాబా ద్ లో పెద్ద ఎత్తున సదస్సు. గత ప్రభుత్వంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయం చెప్పడానికి లేదని, ప్రజలు నిరసన వ్యక్తం చేయడానికి లేదన్నారు.ప్రజాపాలనలో స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంత్రిగా అర్హత లేదని,  కలెక్టర్ పై దాడిచేస్తే అరెస్టు చేయొద్దని, చట్టం తన పని తాను చేసుక పోతుందన్నారు. వేములవాడ అథారిటీ ఉండగా బోర్డు వేయడానికి లేదని, బోర్డు ఏర్పాటుకు గల  మార్గాలను పరిశీలిస్తామని తెలిపారు.





### సిపిఎం జిల్లా మహా సభలు విజయవంతం చెయ్యాలి

**- సభలను విజయవంతం చేయాలని కరపత్రలను ఆవిష్కరించిన**
**- జిల్లా కమిటి సభ్యుల మల్లారపు అరుణ్ కుమార్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలకేంద్రంలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు,) సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు ఈనెల 19 20 రాజన్న సిరిసిల్ల జిల్లాలో షాదీ ఖానా హాల్లో  జరుగుతున్నాయని సభలను విజయవంతం చేయాలని కరపత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షనా నిలబడినా జెండా ఎర్ర జెండా అని అన్నారు పేద ప్రజలు కోసం ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో పోరాటలు చేస్తుందని ఈ జిల్లా మహాసభలో కూడా కార్మికుల ప్రజలు సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మానలు చేస్తుందని అన్నారు. ఈ సభలకు పెద్ద ఎత్తున హాజరై విజయ వంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్,దేవయ్య, రాజేల్లయ్య,చంద్రయ్య,అంజయ్య దేవరాజు పాల్గొన్నారు.

### క్రిమి సంహారక మందుల డీలర్లతో ఎస్సై సమావేశం

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండలంలో వ్యవసాయ అధికారి ప్రణీత సమక్షంలో క్రిమి సంహారక మందుల డీలర్లతో ఎస్సై పృథ్వీధర్ గౌడ్ శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.మండలంలోని వ్యవసాయదారులకు మాత్రమే క్రిమిసం హారక మందులు విక్రయించాలని వ్యవసాయదారులు కాని వారికి ఇతరులు ఎవరైనా మందులు కావాలని అడిగితే ఇవ్వవద్దని షాపు యజమానులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని వివిధ ఫర్టిలైజర్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.20, 000 ఆర్థిక సాయం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో వారం రోజుల క్రితం శబరిమల పాదయాత్రకు వెళు ుండగా వంగపల్లి హరీష్ప మాదవశాత్తు యాక్సిడెంట్లలో మరణించగా, లయన్స్ క్లబ్ తరఫున అధ్యక్షులు కటకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబా నికి శనివారం 20,000 వేల  ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భ ంగా హరీష్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో జడ్ సి మారం కుమార్, డిస్టిక్ కో ఆర్డినేటర్ తీగల వెంకటేశ్వరరావు, కోశాధికారి వరాల వెంకట కృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, బాసెట్టి శ్రీనివాస్, నిజాం నరేందర్, వంగపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.

### హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మానాల యువకుడు మృతి

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన చంద వంశీ (20) అనే యువకుడు హైదరాబాద్ లోని సుల్తాన్ బజార్ పీఎస్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం మానాల గ్రామానికి చెందిన చంద వంశీ హెూటల్ మేనేజ్మెంట్ పూర్తి చేసి హైదరాబాద్ లోని ప్రైవేట్ హెూటల్లో పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి సుల్తాన్ బజార్ పీఎస్ పరిధిలో ఎదురె దురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో చంద వంశీ తీవ్ర గాయాలై మృతి చెందాడని తెలిపారు. చంద వంశీ మృతి చెందడంతో కుటుంభ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో మానాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయండి

**సూర్య గంభీరావుపేట**



మాలల మహాపాదయాత్రకు మాల లంతా తరలివచ్చి విజయవంతం చేయాలని, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల అధ్యక్షుడు గన్నె నాగరాజ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ తలపెట్టిన మహా పాదయాత్ర భద్రాచలం నుండి పాదయాత్ర 19న రాజన్న సిరిసిల్లలోకి వస్తున్నందున వారికి ఘన స్వాగతం పలకడానికి మండలం నుండి మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మాల మాల ఉపకులాల వర్గీకరణను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా బాధ్యులు  మల్యాల రాజవిర్ ఏడబోయిన రాజు ఎగదండి స్వామి బందరమేష్ నాయకులు టేకుమల్ల బాలయ్య దోసల ఉపేందర్ దోశల శంకర్ గాదం ఆదిత్య తోడేటి సుదర్శన్ టేకుమల రాజు దోసల రాజనర్సు టేకుమల చిన్న పిట్ల శ్రీధర్ బరిగెల బిక్షపతి చింతకింది స్వామి ఇట్లా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గూడూరి ఉమాదేవి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత మాధవ్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచులు సంబ లక్ష్మీరాజం, ప్రేమ్ సాగర్ రావు తదితరులు ఉన్నారు.

### ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజున స్వామి వారి రథోత్సవం శనివారం శోభాయమానంగా జరిగిం ది. ఆధ్యాత్మిక చింతన, భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథోత్సవ వేడుకలు మార్మోగాయి. అందంగా అలంకరించిన రథంపై ఉంచిన స్వామి వారి ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా కొనసాగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా, ఇందిరాచౌక్ మీదుగా తిరిగి స్వామి వారి రథం కోవెలకు చేరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి, మంచె రాజేశం, మాడిశెట్టి అభిలాష్, ఆకుల గగన్, దువ్వాక గంగాధర్, దయ్యాల శ్రీనివాస్, నారాయణ, అంబటి గంగాధర్, దాసరి గంగారాజంలతో పాటు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన కేకే

**సూర్య తంగళ్లపల్లి**




నేరళ్ల గ్రామ శాఖ అధ్యక్షులు కోల శంకర్  మాతృ మూర్తి కోల పోచవ్వ లక్ష్మీపురం గ్రామానికి చెందిన మిట్టపల్లి రాంరెడ్డి, మల్లారెడ్డి మాతృమూర్తి మిట్ట పల్లి ప్రమీల గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్తు లైనారు నేడు వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శిం చిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కెకె మహేందర్ రెడ్డి వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మెన్ నర్సింగం గౌడ్,బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు,మండల నాయకులు కటకం రాజశేఖర్,శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,భీమవరం శ్రీనివాస్,ఏఎంసీ డైరెక్టర్లు కళ్లపల్లి తిరుపతిరెడ్డి, ఆరెపల్లి బాలు,గుగ్గిళ్ళ రాములు, ఆనంద్ గ్రామ శాఖ అధ్యక్షుడు చందు లక్ష్మీపతి గౌడ్, ప్రశాం త్,మధు,అల్లం సాయి గంభీరావుపేట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### యువతకు ఆదర్శం కొట్టెపల్లి రాహుల్ కుమార్

**- గ్రూపు -4 లో  రాహుల్ ఎంపిక హర్షణీయం**

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలంలోని జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన కొట్టెపల్లి కనుకయ్య-మధులత దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కొడుకులు ఉన్నారు. వ్యవసా యం,ఆటో డ్రైవర్ గా పని చేస్తూనే తన పిల్లలను కష్టపడి చదివించారు.కుమార్తె కళ్యాణి గత 10 ఏళ్ల క్రితం కానిస్టేబుల్ ఉద్యోగాన్ని పొంది ప్రస్తుతం జగిత్యాల జిల్లా, కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుంది. ఇటీవల విడుదల చేసిన టీఎస్ పీఎస్సీ గ్రూపు-4  ఫలితాలలో కొట్టెపల్లి రాహుల్ కుమార్ రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో జగ్గారావుపల్లి గ్రామస్తులు,మండలంలోని పలువురు ప్రముఖులు కొట్టెపల్లి రాహుల్ కుమార్ ఉద్యోగం సాధించడం హర్షణీయమని, రాహుల్  యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచారని, యువత రాహుల్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తుకు  కృషి చేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నియో జకవర్గ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనర సింహా రావు శనివారం పరామర్శించా రు. మండల కేంద్రానికి చెందిన సనుగుల గోవర్ధన్, ఓద్యారపు మోహన్‌లు ఇటీవల అనారోగ్యంతో మరణిం చగా వారి కుటుంబాలను నాయకులతో కలిసి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జలగం కిషన్ రావు, నాయకులు గంగం మహేష్, దప్పుల అశోక్, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, దుబ్బ రవి, ఉప్పులూటి గణేష్, గెంటె ప్రశాంత్, దయ్యాల నారాయణ, సింగారపు గంగారెడ్డి, నరేష్, పెద్దులు, కొండయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత ఆలోచనలు చేసి వాటిని సాధించడానికి కృషి చేయాలి

**సూర్య జగిత్యాల**



విద్యార్థులు ఉన్నత ఆలోచనలు చేసి వాటిని సాధించడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణం లోని పురానీ పెట్ ఉన్నత పాఠశాలలో 13.5 లక్షలతో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో, చదువులో గెలుపు ఓటములు సహజం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి కృషి చేస్తుంది. రాష్ట్రం లో స్కిల్ యూనివర్శిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది అని,జగిత్యాల కి కూడా త్వరలో పాఠశాల రానుంది అని అన్నారు. సైన్స్ ల్యాబ్ ఏర్పాటు తో విద్యార్థులు సాంకేతిక,సైన్స్ పరిజ్ఞానానికి చాలా దోహదం చేస్తాయన్నారు. దాతలు, పూర్వ విద్యార్థులు సహకారం తో సైతం పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కమిషనర్ చిరంజీవి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, స్థానిక కౌన్సిలర్ పులి రమ,హెడ్ మాస్టర్ రాజయ్య, ఏఈ ధనుంజయ్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, ఎం ఈ వో భీమయ్య, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు,కౌన్సిలర్ కోరె గంగ మల్లు,నాయకులు బట్టు సుధాకర్, వీర బత్తిని శ్రీనివాస్,కోలగాని సత్యం, పుల్ల మల్లయ్య, ప్రభాథ్ సింగ్ ఠాగూర్, కత్రోజ్ గిరి, గట్టు రాజు, రంగు మహేష్,ఏనుగుల రాజు, చోట్ల మనోహర్, క్రాంతి,సంగెం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ ను తొలగించాలని రోడ్డెక్కిన విద్యార్థినిలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లోని మహాత్మా జ్యోతిబాపులే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మమతను తొలగించాలని విద్యార్థినులు శనివారం రోడ్డెక్కారు. ప్రిన్సిపాల్ తమని వేధించే వారని, తన అవసరాలకు వాడుకునేదని విద్యార్థిలు ఆవేదన వ్యక్తం చేస్తు వారంతా తమకు న్యాయం చేయాలని కోరుతూ రోడ్డెక్కారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసే వరకు పాఠశాలలోకి వెళ్ళమని తేల్చి చెప్పారు. మిగతా ఉపాధ్యాయులు వారికి నచ్చజెప్పి పాఠశాలలోకి పంపించారు.

**- ప్రిన్సిపాల్ మమత పై వేటు**

రెండు రోజుల క్రితం ప్రిన్సిపాల్ మమత లీవ్ లో ఉండి పాఠశాలకి వచ్చి వ్యక్తిగతంగా జరిగిన గొడవ పై ఆర్ సి వో అంజలి విచారణ చేపట్టి ఎంక్వరి రిపోర్ట్ ను ప్రిన్సిపాల్ సెక్రటరీ కి పంపారు. ఆ నివేదిక ఆదారంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మమత ను సస్పెండ్ చేస్తు గురుకుల స్టేట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సైదులు ఉత్తర్వులు జారీ చేశారు.

### కొండగట్టు అంజన్నను దర్శించుకున్న
## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య మల్యాల**

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని శనివారంకరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలోఆలయ సూపరింటెండెంట్ హరిహర నాథ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య-కోరుట్ల**




మెట్పల్లి డిఎస్పీగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన అట్లూరి రాములును కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యం రావు, మాజీ కౌన్సిలర్ హమీద్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓ తనిఖీ

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని గోడిషలపేట గ్రామలో వరి ధాన్యం కేంద్రాన్ని శనివారం ఎ ఓ కామల్ల మహేష్ ఎ ఇ ఓ బలిజాపెల్లి సందీప్, కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. మొదటి సారి గ్రామ, వరి ధాన్యం కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఎ ఓ కి, తాజా మాజీ ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ ముస్కు కవితా దేవేందర్ రెడ్డి, శాలువా తో సత్కరించి ఆహ్వానించరు. ఈ కార్యక్రమంలో సామ ఎల్లారెడ్డి, వన్నెల నరసింహారెడ్డి, జిల్లా శ్రీనివాస్, మెరుగు మహేందర్, చింతకింది పోచయ్య, వీరగోని సంతోష్, నాగుల శివ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండం లోని పలు గ్రామల్లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం అధ్యక్షులు శనివారం ప్రారంభించారు. కిషన్ రావు పేట కొనుగోలు కేంద్రాన్ని ఎండపల్లి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గూడ రాంరెడ్డి, వెంకటాపూర్, పసిగామ కొనుగోలు కేంద్రాలను తిమ్మాపూర్ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నాయిని సత్తన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు గ్రామాల్లోని దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు పూదరి రమేష్,పోలోజీ శ్రీనివాస్,సప్ప లింగయ్య, అన్నంనేని సత్యనారాయణ, సప్ప రాజు, కుస వినోద్,పండు రాజు, ఎఈఓ పిర్దోస్,రాందేని కోటయ్య, బొప్పు తిరుపతి,నరేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య మల్యాల**



మల్యాల ఎక్స్ రోడ్ క్రోడ్ సమీపంలో గల ఎన్ ఎస్ వి (ఆల్ఫోర్స్) పాఠశాలను గ్రూప్-త్రీ పరీక్ష కేంద్రంగా కేటాయించగా పరీక్ష కేంద్రాన్ని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. గ్రూప్ త్రీ పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగాకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతకు ముందు ఎన్ ఎస్ వి పాఠశాలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మునీందర్, ఆర్ ఐ తిరుపతి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
## ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని గంగారాం తండ గ్రామంలో ప్యాక్స్ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు.ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ గ్రీష్మ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగ కొనుగోలు కేంద్రానికి సంబంధించిన వాటి గురించి కలెక్టర్ ఏఈవో గ్రీష్మ ను అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో ఏఈవో గ్రీష్మ కలెక్టర్ కు వివరించారు. దీంతో కలెక్టర్ సత్య ప్రసాద్ ఏఈవో గ్రీష్మ పని తీరును పూర్తి స్థాయిలో తెలుసుకొని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధు సూదన్, డిఆర్డిఓ, రఘువరుణ్, తహసీల్దార్ రమేష్, ఎంపిడివో స్వరూప, ఏఈవో గ్రీష్మ, ఆర్ఐ కర్నాకర్,అధికారులు రైతులు పాల్గొన్నారు.

## యువతి వివాహ ఖర్చులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారం గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహ ఖర్చులకు గాను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ రూ 10,000 ఆర్థిక సహాయం అందించారు. యువతి వివాహానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యేకు యువతి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు నారపాక రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### వరి ధాన్యం మద్దతు ధరకే
## అమ్ముకోవాలి వ్యవసాయ అధికారులు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలలోని గుడిసెలపేట, ముంజంపల్లి, మారేడుపల్లిలో వ్యవసాయ అధికారి మహేష్, ఏ ఈ ఓ సందీప్ శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సందర్శిస్తూ రైతులకి , తప్పతాలు తదితర నాణ్యత ప్రమాణలా గురించి అవగాహన కల్పించడం జరిగింది. ధాన్యం మద్దతు దరకి మాత్రమే అమ్ముకోవాలని వివరించారు. ఇందులో పలువురు గ్రామ రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య జగిత్యాల అర్బన్**




విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాలలో శ్రీ చైతన్య డిగ్రీ కాలేజీలో దదిచీ రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ కరీంనగర్ బ్రాంచ్ సౌజన్యంతో, రక్త వర్గీకరణ కార్యక్రమాన్ని చేపట్టరు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ మాట్లాడుతూ అయోధ్యలో 1992లో కర సేవకులు కళంకిత కట్టడాన్ని తొలగించిన రోజును మొట్టమొదటగా అమరులైన కొఠారి సోదరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరము దేశవ్యాప్తంగా లక్షలాది కార్యకర్తలు రక్తదాన శిబిరాలను నిర్వహించి లక్షా 30 వేల యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జగిత్యాల పట్టణంలో బజరంగ్దళ్ కార్యకర్తలు యువకులు ముందుకు వచ్చి రక్తాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరాజ్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రాంత గో రక్ష టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ కల్లెడ రోహిత్, బజరంగ్దళ్ నగర సంయోజక్ పాదం మహేందర్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, భజరంగ్దళ్ కార్యకర్తలు యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు అన్యాయం వాటిల్లితే కమిషన్ అండగా ఉంటుంది

## - జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎస్సీ కులస్తులకు న్యాయపరమైన హక్కులకు భంగం వాటిల్లితే, వారి సమస్యల పరిష్కారం కోసం జాతీయ ఎస్సీ కమిషన్ అండగా ఉంటుందని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రం పేర్కొన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పర్యటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హరిజనులకు,గిరిజనులకు అన్యాయాలు, జరిగితే న్యాయం ఎవరు చేయరనె ఉద్దేశంతోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు చూపుతో వారికి సత్వర న్యాయం చేయడానికి కమిషన్ ఏర్పాటు చేశారన్నారు.అగ్రవర్ణాలు, భూస్వాములు ఇబ్బం దులకు గురిచేసిన,ఎస్సీ కులస్తులకు సంబంధిం చినటువంటి భూములను ఆక్రమించుకున్న, దౌర్జన్యంగా లాక్కున్న,కులం పేరుతో దూషించిన, 338 ఆర్టికల్ ప్రకారం,1989 ఎస్సీ, ఎస్సీ యాక్టు ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడానికి నేషనల్ కమిషన్ పనిచేస్తుందన్నారు, అలాగే సుమోటోగా తీసుకొని వారిపై కేసులు చేసే అధికారం కమిషన్ కు ఉంటుందని,77 సంవత్స రాల భారతదేశంలో ఎస్సీ కులస్తుల సంబంధిం చిన భూములు లాక్కోవడం,వారిపై అత్యాచారా లు, హత్యలు, జరుగుతుండడం చాలా బాధాక రమన్నారు. చట్టాలు మరింక కఠినంగా ఉండా లని ఉద్దేశంతో 2018, ఆగస్టు 17న నరేంద్ర మోడీ ప్రభుత్వంలో 1989 ఎస్సీ,ఎస్టీ, చట్టాన్ని పటిష్టం చేయడానికి, బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని మరో చట్టాన్ని మోడీ ప్రభు త్వంలో అమలు చేయడం జరిగిందన్నారు.అలాగే అధికారులు చట్టాన్ని విస్మరించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతుందని ఆ చట్టంలో పొందుపరిచారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ కులస్తులకు సంబంధించిన సమస్యలు ఉంటే, సమస్యలు పరిష్కారం కానీ ఎడల జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేయాలని వెంటనే సమస్య లు పరిష్కరిస్తామని ఎస్సీ కులస్తులకు ఈ సంద ర్భంగా ఆయన తెలిపారు. ఆయన వెంట ఆల్ ఇండియా అంబేద్కర్ రాష్ట్ర నాయకులు పాల రాజేశం, దళిత నాయకులు అంబాల రాజేందర్, మండల అంబేద్కర్ నాయకులు ఉమామహేశ్వర్, తదితరులు ఉన్నారు.

## నవంబర్ 19న దివ్యాంగుల ఆటల పోటీల నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్ నందు నవంబర్ 19న దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అందులకు పరుగు పందెం,షార్ట్ పుట్, చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం,షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బదిరులకు పరుగుపందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.10 నుంచి 17 సంవత్సరాలలోపు వయసు గల దివ్యాంగులకు ఒక కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాలకు వయసు గల దివ్యాంగులకు మరో క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు నవంబర్ 19న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్ నందు హాజరు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సింగరేణి ఓబీ ప్రైవేట్ కాంట్రాక్టు కంపెనీల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలి

**- రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో పనిచేస్తున్న ఓబీ ప్రైవేట్ కాంట్రాక్టు కంపెనీల్లో స్థానికులకు, సింగరేణి ప్రభావిత గ్రామ ప్రజలకు, యువకులకు 70 శాతం ఉద్యోగ అవకాశం ఇవ్వాలని రామగిరి మండల బీ.జే.వై.ఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఇక్కడ పని చేస్తున్న కంపెనీలు స్థానికు లకు అవకాశం ఇవ్వకుండా వివిధ ప్రాంతాలకు, వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని తీసుకువచ్చి కంపెనీలని నడుపుతున్నారని ఆరోపించారు. ఇక్కడ సింగరేణిలో స్థానికులకి జరుగుతున్న అన్యాయం గురించి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఇప్పటికైనా స్థానికులకు 70% అవకాశాన్ని కల్పించా లని, లేకుంటే పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన క్యాంపుల్లో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

## బాధిత కుటుంబాలకు సారయ్య గౌడ్ పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామ కృష్ణ తండ్రి లక్ష్మయ్య, గంగాధరి రాజేశ్వరిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుం బాలను శనివారం కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య, మార్కెట్ డైరెక్టర్ ఎనగంటి రవి, నాయకులు పోల్సాని సునీల్ రావు, భూషణ వేణి లక్ష్మణ్, మోహన్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## అనారోగ్య బాధితులకు భరోసా

**- ఆపద్బాంధవుడు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**- రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి మంజూరు**

**సూర్య ముత్తారం**



అనారోగ్య బాధితులకు భరోసా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి మంజూరు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సొల్లు సాత్విక్ కు రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి ని మంజూరు చేసి అందించారు. సొల్లు సాత్విక్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం చేయించు కోవడానికి డబ్బులు లేకపోవడంతో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వైద్య చికిత్సకు సంబంధించిన రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి ని మంజూరు చేసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందజేశారు. రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీకి సాత్విక్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## బడుగుల హక్కులకై పోరాటం


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగుల హక్కులకై పోరాటం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ తెలి పారు. ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్య, వైద్యం, భూమి, ఇల్లు, ఉపాధి అవకాశాలను కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేయబోతుం దని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 18న జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కనకం గణేష్ మహారాజ్ మాట్లాడుతూ ఈనెల 19, 20 తేదీలలో జిల్లాల్లో అన్ని మండలాల తహసిల్దార్లకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలని, ఆత్యాధునిక వసతులతో ఉచిత వైద్యం, పనికి తగ్గ వేతనంతో ఉపాధి, నివసించడానికి నాలుగు గదుల ఇల్లు, అర్హులైన వారికి సాగునీటితో కూడిన ఎకరం భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఆవునూరి సతీష్ మహారాజ్, క్యాదసి రమేష్, మాతంగి రేవంత్, ఎండీ అశ్రఫ్, ఏదుల్ల ప్రవీణ్, శనిగరపు కృష్ణ, దేవేందర్, ప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ను సన్మానించిన సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ డి వేణు ను శనివారం కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి బొకె అందించి శాలువా తో సన్మానించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆరెల్లి రమేష్, నాయకు లు సునీల్ రావు, సురేష్ తదితరులు ఉన్నారు.

## విజ్ఞాన సందర్శనలతో విద్యార్థులకు మేలు

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విజ్ఞాన సందర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని, కొత్త అంశాలను ఆలోచించడం నేర్చుకోవడం పట్ల పిల్లల ఆసక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విజ్ఞాన సందర్శనకు వెళ్లిన పిల్లలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ- హబ్, టీ వర్క్స్‌లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకు న్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలని కోరి కను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.సురేంద్ర ప్రసాద్, టీచర్లు లక్ష్మణ్, మంజుల రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేను కలిసిన ఆర్జీ-2 జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ను ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన బి.వెంకట య్య మర్యాద పూర్వకంగా శని వారం కలిసారు. శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందించి, పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు రామగుండం నియోజ కవర్గం ప్రాంతంలో సింగరేణి నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై చర్చించారు. నూతనంగా ఎస్ఓటు జీఎం గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఏం.రాము డు కూడా పరిచయం చేసుకున్నారు.

## సాహిత్య పోటీలలో సుద్దాల విద్యార్థినీల ప్రతిభ

**సూర్య - సుల్తానాబాద్**



బాలల దినోత్స వాన్ని పురస్కరిం చుకుని తెలంగాణ సంగీత నాటక అకాడమీ, తెలం గాణ సాహిత్య అకాడమీ సం యుక్తంగా హైద రాబాద్ లోని రవీంద్ర భారతి, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సంగీత, సాహిత్య, గాన, నృత్య, ఏకపాత్రాభినయ పోటీలలో మండలంలోని సుద్దాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు పాల్గొని ఉత్తమ ప్రదర్శనలు కనబరచి పలు బహుమతులు అందుకున్నారు. విద్యార్థినీలు అణుదీప్తి, అనన్య, అవంతిక, జి.శ్రీవర్షిణి, ఆర్. మహితలు తెలంగాణ లోక కవి అందెశ్రీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ రావు విద్యారినీలకు అభినందనలు తెలిపా రు. విద్యార్థినిలు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదములు తెలిపారు.

## 20న మహారాష్ట్ర ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నవంబర్ 20న మహారాష్ట్ర ఓటర్లుగా నమోదైన వారికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు నవంబర్ 20న పోలింగ్ జరుగుతున్నాయని, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటరుగా నమోదయి ఉండి తెలంగాణ రాష్ట్ర పరిధిలోన పరిశ్రమలు దుకాణాలలో పనిచేయుచున్న సిబ్బంది కార్మికులు ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, మహారాష్ట్రలో ఓటు కలిగిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# పిల్లిపల్లె రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ

## - అమ్మవారి పుస్తెలు ఆపహరణ - పోలీసులకు ఫిర్యాదు చేసిన గౌడ కుల పెద్దలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో అమ్మవారి విగ్రహం మెడలో సుమారు రూ.20 వేల విలువ గల పుస్తెలు అపహరణకు గురైంది. రేణుక ఎల్లమ్మ ఆలయంలో రాత్రి పెద్ద ఎత్తున శబ్దాలు రావడంతో ఆలయం సమీపంలోని గృహ వాసులు నిద్ర నుండి మేల్కొని రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజారి కి ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆ రాత్రే వెంటనే ఆలయం వద్దకు పలువురు గౌడ కుల పెద్దలు చేరుకున్నారు. అప్పటికి ఆలయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఉన్నట్లు గ్రహించారు. గుడిలో ఉన్నది ఎవరు అని ప్రశ్నించగా గుర్తు తెలియని వ్యక్తి కరెంట్



ఫీజ్ తీసేసి ఆ చీకట్లో గుడిలో నుండి తప్పించుకుని పరారైనాడు. అతని వెంట గౌడ పెద్దలు కొంత దూరం వెంబడించారు. అతను వారికి చిక్కకుండా పారిపోయాడు. వెంటనే గౌడ కుల పెద్దలు ఆలయంలోకి వెళ్లి పరిశీలించగా అమ్మవారి మేడలోని పుస్తెలు  కనిపించలేదు. దీంతో ఆపహరణ జరిగిందని తెలుసుకున్నారు. 100 నెంబర్ కు డయల్ చేసి పిల్లిపల్లె రేణుక ఎల్లమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారని సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి కమాన్ పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్ తన పోలీసు సిబ్బందితో చేరుకున్నారు. పరిసరాల్లో గాలించగా ఓ వ్యక్తికి సంబంధించిన ఆధార్ కార్డు తో పాటు సెల్ ఫోన్ లభించినట్లు తెలిసింది. శనివారం గౌడ కుల పెద్దలు రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగిందని కమాన్ పూర్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ మేరకు దొరికిన ఆధార్ కార్డు, సెల్ ఫోన్ అమ్మవారి ఆలయంలో అపహరణకు పాల్పడిన వ్యక్తి వేనా లేకపోతే మరొక్కరివా? చోరీకి పాల్పడింది ఒక్కరేనా ఇంకా ఎవరైనా ఉన్నారా? రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిసింది.

# పుట్టుకతో వచ్చే గుండె జబ్బు - చికిత్స

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం తెలిపారు. ఆర్.బి.ఎస్.కే ద్వారా జూలై నెల నుంచి జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహించిన మెడికల్ క్యాంపుల ద్వారా 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు  19 మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ, 3 చిన్నారులకు మెడికల్ మేనేజ్మెంట్, 4 చిన్నారులకు రివ్యూ ద్వారా మొత్తం 26 మంది చిన్నారులకు వైద్య చికిత్స పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో మరో 4 చిన్నారులకు చికిత్స జరుగుతుందని, వారం రోజులలో 2 చిన్నారులకు అడ్మిట్ చేస్తామని, కార్డియాక్ క్యాంపు కోసం 1 చిన్నారి ని కూడా త్వరలోనే అడ్మిట్ చేస్తారని, మిగతా 3 రినీ ఆపరేషన్ కోరకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గుండె జబ్బు గల చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తూ వారి ప్రాణాల సంరక్షణకు జిల్లా తరపున సంపూర్ణంగా కృషి చేస్తున్నామని వీటికి  కృషి చేసినా జిల్లా వైద్య అధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఆర్.బి.ఎస్. కె. ప్రోగ్రాం అధికారి డా. కిరణ్ కుమార్నీ, ఆర్బి.ఎస్.కే. మొబైల్ హెల్త్ టీమ్స్నీ అభినందిస్తున్నారు కలెక్టర్ తెలిపారు.

# మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా 71వ సహకార వారోత్సవాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం అన్నపూర్ణ మండల మహిళ సహకార సమాఖ్య కార్యాలయంలో 71 వ జాతీయ సహకార వారోత్సవాల కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశనికి జిల్లా సెర్ప్ సంస్థాగత(ఐబీ) అదికారి మాణిక్ రెడ్డి,జిల్లా సహకార కార్యాలయ సూపరింటెండెంట్ సుజాత హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార శాఖ 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార శాఖ ఆదేశాల మేరకు జిల్లాలో 14వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించే రోజు వారి కార్య



క్రమాల్లో భాగంగా మండల సమాఖ్య ఆధ్వర్యంలో వ్యవస్థాపక,ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహించడంలో సహకార సంఘాల పాత్ర పై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో గ్రామ మహిళ సహకార సంఘాల ద్వారా ఆయా ప్రభుత్వ కార్యక్రమాలు సభ్యులకు అందేలా చూడాలని,అలాగే సామజిక, ఆర్థిక కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలుస్తు సహకార సంఘాల పాత్రకు న్యాయం చేకూరుస్తున్నారని అన్నారు.ఎపియం వి.గంగాధర్,సి.సి.లు గంగారాం, రవీందర్, శ్రీనివాస్,మరియా, విద్యాసాగర్, రూరల్ మండల అధ్యక్షురాలు మారు.సత్తవ్వ, కార్యదర్శి శ్రీలత,అర్బన్ అధ్యక్షురాలు దేశవని. గంగా భవాని, కార్యదర్శి జమున, సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్ లతో పాటు రెండు మండలాల్లోని ఆయా గ్రామాల మహిళ గ్రామ సహకార సంఘాల అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఏ విధంగా కష్టపెట్టినా ప్రభుత్వపరంగాకటిన చర్యలు తీసుకుంటాం

## - జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు  జువ్వాడి కృష్ణా రావు, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి,ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణా రావు,  మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒక్క గ్రాము ఎక్కువ తూకం వేసిన సహించేది లేదని, సంచి 41 కిలోలకే తూకం వెయ్యాలని, సన్న వడ్ల సంచులకు సెంటర్ నిర్వాహకులే చాప కొట్టించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులని ఏ విధంగా ఇబ్బంది పెట్టిన ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నగునూరి గంగాధర్ గౌడ్,ముక్కెర రాజేష్, కరిపెల్లి అజయ్ రెడ్డి,గడ్డం హన్మక్క, ఏనుగుందుల పద్మ, కుర్మ తిరుపతి, గోపిడినారాయణ,పన్నాలలింగారెడ్డి,సురుకంటిమహిపాల్,రణధీర్,ఎలైజర్,తొట్ల మహేష్,బాద విజయ్, మధు, శివ, అదీబ్, ముకేశ్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ వెంకన్న దర్శించుకున్న బిజెపి నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి కోవెలలో బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని చివరి రోజుస్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి ఆశీర్వాదం తీసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితో పాటు బీజేపీ కోరుట్ల మండల అధ్యక్షులు పంచరి విజయ్ కుమార్,మరియు బీజేపీ, బీజేవైఎం, వివిధ మోర్చాలపదాధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దర్శించుకున్నారు.

# రైతులతో విద్యుత్ అదికారుల ముఖాముఖి

**సూర్య బీర్పూర్**




బీర్పూర్ మండలం లోని  మంగెల గ్రామంలో శనివారం పొలం బాట కార్యక్రమానికి విద్యుత్ శాఖ సహాయక అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్  రైతులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. వారికి కెపాసిటర్ వినియోగం వల్ల వచ్చు లాభాలను, విద్యుత్  ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఇట్టి సమావేశంలో రైతులు నరేందర్, తిరుపతి, బాలయ్య, మల్లారెడ్డి, రాజన్న, వెంకటేష్, పెద్ద మల్లయ్య,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - చీర్లవంచలో కాంగ్రెస్ మండల స్థాయి సమావేశం

**సూర్య వేములవాడ**



ఈ నెల 20న వేములవాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ధృఢ సంకల్పంతో  ముందుకు పోతుందని తెలిపారు.ఈ నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వస్తున్నారని వేములవాడ అర్బన్ మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి పర్యటన ఒక వేదికగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు.చిర్లవంచ గ్రామంలో బెడ బుడగ జంగల వారికి స్మశాన వాటిక కోసం ఎకరం స్థలం కేటాయించినట్లు  పేర్కొన్నారు.గతంలో టీపీసీసీ హోదాలో ముంపు గ్రామాల్లో రేవంత్ రెడ్డి బస చేసారని వారికి ముంపు గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహనా ఉందని తెలిపారు. వారి ఆధ్వర్యంలో ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కారం లభిస్తుందన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనకి చేసిన టాస్క్ ఫోర్స్ టీం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి పీహెచ్సీని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీమ్ సందర్శించి డ్రగ్స్ ను ఆడిట్ చేశారు. ఈ తనిఖీలలో డిప్యూటీ డైరెక్టర్ కృష్ణవేణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు ఉన్నారు. వీరి వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ, వైద్య సిబ్బంది ఉన్నారు.

# అతికం సురేష్ గౌడ్ కు సన్మానం

## - బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో

**సూర్య బోయినపల్లి**



బోయిన్‌పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఇటీవల గ్రూప్-4 ప్రభుత్వం ఉద్యోగం సాధించిన అతికం సురేష్ గౌడ్‌కు బీసీ రాజ్యాధికార సమితి చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ బోయిని వేణు యాదవ్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూరుగుపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సంతోషమని, అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్, జిల్లా నాయకులు అతికం తిరుపతి కొలుపుల కార్తీక్, జగదీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎరుకల కోసం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కేమసారం తిరుపతి డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పందులను చంపేసిన ఎరుకల కుటుంబాలను గుర్తించి వారికి కాంటాక్ట్ బేసిక్,ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉపాధి కల్పించాలని కోరారు. ఎరుకల కులస్తుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని అందుకు కావాల్సిన నిధులు  కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేయాలని, పందుల పెంపకం దారులకు ప్రతి కుటుంబానికి ఐదు గుంటల స్థలాన్ని కేటాయించా లన్నారు.యువకులకు బ్యాంకులతో సంబంధం లేకుండా స్వయం ఉపాధి పథకాలను ప్రభుత్వం శిక్షణ ఇచ్చి రుణాలు ఇప్పించాలని కోరారు. త్వరలో ఎరుకల కులస్తుల హక్కుల కోసం ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కోనేటి పోచయ్య,బిజిలి దేవయ్య, కోనేటి ఉప్పలయ్య,తిమ్మసాని దుర్గయ్య,కోనేటి రవి,సాగర్ సాయిలు, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నుస్తులాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మింగా సందర్శించిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివినప్పుడే చదువుల్లో రాణించగలుగుతారని సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మింగా సందర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అంతే కాకుండా విద్యార్థులకు పాఠాలు కూడా బోధించారు. అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే



డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థలనుద్దేశించి మాట్లాడుతూ ఇష్టంగా చదివే విద్యా ర్థులు మాత్రమే చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి కనబర్చాలన్నారు. చాలా మంది విద్యార్థులు గణితంపై ఆసక్తిని కనబర్చరని, అలాంటి వారిలో ఇష్టం పెంచేందుకే ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంతోమంది వివిధ రంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. తాను కూడా సర్కార్ బడిలోనే చదివానన్నారు. ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు టి. శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి యువసేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ కుమార్,ఎస్.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంసీసీ అధ్యక్షుడు ఐఎస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చొప్పదండి పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి పేరుమండ్ల గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోత్తురి మహేష్,కౌన్సిలర్ కొట్టే అశోక్, తిరుపతి, గుర్రం రమేష్, వొల్లాల కృష్ణాహరి, ముద్దసాని రంగన్న, మునిగల సుధాకర్, విద్యాసాగర్ రావు, మవురపు రాములు, కడరి శంకర్, మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్స్, మహిళ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హంగర్ బన్ కేఫ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ లోని రామకృష్ణ కాలనీలో గల సుభాష్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హంగర్ బన్ కేఫ్ ని మనకొండూర్ శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలకు వెలిచాల రాజేందర్ రావు పరామర్శ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు కే హనుమం తరావు అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శనివారం పరామర్శించారు. కరీంనగర్ లోని హనుమంతరావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. హనుమంతరావు మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హనుమంతరావు డీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎంతో మంచి పేరు సంపాదించారని కొనియాడారు. నాయకులు, కార్యకర్తలు పట్ల ఆయన ఎంతో అభిమానం చూపించేవారని గుర్తు చేశారు. అలాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ లో సీనియర్ జర్నలిస్టు, వీ6 వెలుగు నెట్వర్క్ ఇన్చార్జి, బ్యూరో చీఫ్ చిల్ల మల్లేశంను వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. మల్లేశం తండ్రి లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాజేందర్ రావు అల్గునూర్ లోని వారి నివాసానికి వెళ్లి చిల్ల మల్లేశంను పరామర్శించారు. లక్ష్మయ్య మృతి గల కారణాలను మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మయ్య మృతదేహం వద్ద వెలిచాల రాజేందర్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు నివాళులర్పించారు. రాజేందర్ రావ్ వెంట కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గోపు మల్లారెడ్డి, కాల్వ మల్లేశం, కంది లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

## జమ్మికుంట, నగరంలలో అట్రాసిటీ కేసు పై ఎసిపి విచారణ

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట, నగురం గ్రామాలలో కులం పేరుతో దూషించినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా హుజరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి శనివారం విచారణ చేపట్టారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని పద్మశాలి వాడలో నివాసం ఉంటున్న ఈర్ల రజిత ను తన ఇంటి పక్కన నివాసముంటున్న మడిపల్లి అనిల్ అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేయగా శనివారం ఏసిపి విచారణ చేపట్టారు. అలాగే మండలంలోని నగురం గ్రామంలో కవ్వంపల్లి లలిత అనే మహిళ తనను కులం పేరుతో దూషించిందని అదే గ్రామానికి చెందిన పాశికంటి రాణి తిరుపతి ల పై ఫిర్యాదు చేయగా శనివారం ఏసీపి గ్రామంలో విచారణ చేపట్టారు.

## పాఠశాల భవన నిర్మాణమునకు లక్ష విరాళం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో ప్రాంత సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాస రావు పర్యటనలో భాగంగా ఆచార్యుల సమావేశము, కమిటీ సమావేశము జరిగింది .కమిటీ సమావేశంలో పాల్గొన్న సలహా సమితి సభ్యులు డా. పోరండ్ల కిషన్ భవన నిర్మాణమునకు 1 లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు ,ఉపాధ్యక్షులు పురుమల్ల శ్రీనివాస్, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి , సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి , సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ , విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, శైక్షనిక్ ప్రముఖ్ కాటం రవీందర్, సహ కార్యదర్శి కొండా గంగాధర్ , రాపర్తి శ్రీనివాస్ , తాటి రాజేశ్వరరావు , సత్య విద్య సాగర్, విష్ణువర్ధన్ రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బి ఆర్ స్ మైనార్టీ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ నగరానికి చెందిన పలువురు బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులు పలువురుని ఎమ్మెల్యే కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ మజీద్ అలీ, నాయకులు షేక్ గౌస్, ఎండీ హుస్సేన్, షకీల్, ఎండీ అయూబ్, ఇషాక్, షబ్బీర్, రహీం, కరీం. జునైద్, సలీం, ఖలీం, ఎండీ షాహబాజ్, ఫిరోజ్, అబ్దుల్ బారీ, అజ్మత్, ఆదిల్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు జాప ప్రశాంత్ రెడ్డి, మాచర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలి

### - గ్రామంలో పారిశుధ్యం పై ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**సూర్య గంగాధర**

అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పొడి చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతిరోజూ చెత్తను తొలగించి డంపు యార్డుకు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పల్లెలే దేశానిక పట్టుకొమ్మలన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, నాయకులు దాతు అంజి, వేముల అంజి, పెంచాల చందు, బైరిశెట్టి సంపత్, గంగాధర శ్రీకాంత్, ఉట్నాల వంశీ, ఆముదాల రోహిత్ రెడ్డి, తూము రవి, గ్రామస్తులు ఉన్నారు.



## బ్లూ బెల్స్ పాఠశాలలో కే ఐ ల్యాబ్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూ బ్బెల్స్ పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజున కేఐ ల్యాబ్స్ (హైదరాబాద్) వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ (ప్రయోగాత్మక పరిశోధనలు) విద్యార్థుల చేత స్వతహాగా నిర్వహించడం జరిగింది. కే ఐ ల్యాబ్స్ ఫౌండర్ మరియు సీఈవో కరీం ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వీరి టీమ్ మెంటర్స్ ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రయోగాలు పరిశోధనలు ఏ విధంగా చేయాలో క్లుప్తంగా వివరించారు. ప్రతి తరగతి నుండి ఆరుగురు చొప్పున మొత్తం 400 మంది విద్యార్థులను 65 గ్రూపులుగా విభజించడం జరిగింది. ఇందులో ఒక్కొక్క గ్రూప్ కు మూడు ప్రాక్టికల్స్ ఎక్స్పరిమెంట్లు కేటాయించడం జరిగింది. విద్యార్థులు చాలా ఉత్సాహంతో ఫిజిక్స్ కెమిస్ట్రీ మరియు బయాలజీ పుస్తకాలలో ఉన్న ప్రయోగాలు విజయవంతంగా పూర్తి చేశారు. విద్యార్థులు పాఠాలను వినడం కన్నా ఈ విధంగా ప్రయోగాలు చేసిన నేర్చుకోవడం వల్ల వారికి త్వరగా అర్థం అవుతుందని, అలాగే ఎక్కువ కాలం గుర్తుంచుకోవడానికి వీలుంటుందని, పరిశోధనల పైన వారికి ఆసక్తి పెరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి వివరించారు. ప్రతి నెలలో రెండు రోజులపాటు వీరు విద్యార్థులకు ప్రాక్టికల్ ఎక్స్పరిమెంట్స్ నేర్పించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, సైన్స్ బోధించే ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మార్కెట్ వైస్ చైర్మన్ డైరెక్టర్లను సన్మానించిన ఇంగిలే రామారావు

**సూర్య, ఇల్లందకుంట**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నూతన వైస్ చైర్మన్ డైరెక్టర్లను ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు శాలువాతో సన్మానం చేసి స్వీట్స్ తినిపించారు. అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గం కూడా రామారావు ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను రైతులకు అందేలా కృషి చేయాలని నూతన కమిటీకి ఆయన సూచించారు. రైతులకు వ్యాపారులకు హమాలీలకు వారధిలా పనిచేస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం మీరంతా అందుబాటులో ఉండాలని అన్నారు. పార్టీ కష్ట కాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుంది అనడానికి మార్కెట్ కమిటీ నిదర్శనమని అన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నాయకత్వంలో మనమంతా పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్లు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి , సునీల్ ,సూర్య, శ్రీపతి రెడ్డి, రాజేశ్వరరావు, శ్రీనివాస్, సదానందం, రషీద్, శ్యాం కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి

## - మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్- రాజన్న ఆలయంలో ఏర్పాట్ల పరిశీలన

**సూర్య వేములవాడ: 1**

వేములవాడ పట్టణంలో ఈ నెల 20వ తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ సంబంధింత అధికారులను ఆదేశించారు. శనివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు రాజన్న ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎం సందర్శించే చైర్మన్ గెస్ట్ హౌజ్, శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసే ప్రాంతాలను పరిశీలించారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా



ఉండాలని ఆదేశించారు. సమావేశం జరిగే హల్ లో విద్యుత్ ఇబ్బందులు అదేవిధంగా మైక్ సౌండ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించే ఎన్టీఆర్ అతిథి గృహంలో మార్పులు చేయాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన నేపథ్యంలో స్వామి వారికి ప్రత్యేక చేసే ప్రాంతాలు తదితర వాటిపై సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలపై ప్రత్యేక బద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని ఈవో అధికారులకు ఆదేశించారు సమయం తక్కువ ఉన్నందున త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆలయంలో సూచనలు చేసే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈవో ఇతర అధికారులు ఉన్నారు.

# పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో మాతృమూర్తుల వినూత్న కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరంలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో చిన్నారుల యొక్క మాతృమూర్తులు స్వయంగా పాఠశాలకు వచ్చి కథలు చెప్పడం "మై మదర్స్ స్టోరీ టైమ్" అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇట్టి కార్యక్రమాన్ని పారమిత పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.చిన్నారులు మానసికంగా ఆరోగ్యంగా ఎదగాలనే ఆలోచనతో మాతృమూర్తులు తమ పిల్లలకు స్వయంగా కథలు చెప్పడం ద్వారా పిల్లలకు, తల్లులకు మధ్య ఉన్న ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు పెంచడానికి మంచి పునాది వేసిన వారం అవుతాము అనే అలోచనతో ఇట్టి కార్యక్రమానికి




శ్రీకారం చుట్టారు. తేదీ:18.11.2024 నుండి ప్రతి రోజు ఉదయం చిన్నారుల తల్లులు స్వయంగా పాఠశాలకు వచ్చి చిన్నారులకు కథలు చెప్పి చిన్నారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. %బాశ్రీ % ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మేము మా పిలల్లకు స్వయంగా కథలు చెప్పి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపడం అనే ఆలోచన బాగుంది అంటూ తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఒకింత ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇట్టి గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు పాఠశాల యాజవ ాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.మన పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలు, కట్టుబాట్లు నేర్పించవలసిన భాద్యత మన అందరి పైన ఉందని తెలియ జేస్తూ కార్యక్రమంలో పాలుపంచుకున్న మాతృ మూర్తులందరికి పారమిత పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.ఇట్టి కార్యక్రమంలో పారమిత పాఠశా లల అధినేత డా: ఇనుగంటి ప్రసాద్రావు, డైరె క్టర్లు, రాకేష్, రశ్మిత, ప్రాచీ, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమం తరావు, టి. యస్వి.రమణ, ప్రధానోపాధ్యాయ ులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా కేసులో ఇద్దరి నిందితుల అరెస్ట్

## - 1.35 కిలోల గంజాయి స్వాధీనం

**సూర్య, వీణవంక:**

గంజాయి రవాణా కేసులో ఇద్దరి నిందితులను అరెస్టు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సిఐ వరంగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం.... నిందితులు ఏ - 1 బొంగొని పవన్ సాయి, ఏ - 2 బుర్ర శ్రీనాత్ జల్సాలకు అలవాటు పడి డబ్బులు లేక



సులువైన మార్గాల ద్వారా డబ్బు సంపాదించి వారి అవసరాలు తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో గంజాయి ని తక్కువ ధరకు కొని బహిరంగ మార్కెట్ లో అధిక దరలకు అమ్ముదామని నిర్ణయించుకున్నారని, గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ఏ-1 బొంగొని పవన్ సాయి, మిర్యాల రంజిత్ రెడ్డి లను గంజాయితో పోలీస్ వారు పట్టుకోగా, క్రైమ్ నెంబర్ 70/2023 ప్రకారం వీణవంక పోలీస్ స్టేషన్ లో కేసు కాగా జైలు కు వెళ్లి వచ్చారని తెలిపారు. మహారాష్ట్ర లోని బల్లార్షా లో గంజాయి విరివిగా చాలా తక్కువ ధరకు విక్రయం చేసుకుందామని ముందుగా అనుకున్న విధంగా ఈనెల 14న ఉదయం ఇద్దరు కలిసి జమ్మికుంట నుంచి బల్లార్షా కు రైలు ప్రయాణం ద్వారా అక్కడ ఒక గుర్తు



తెలియని వ్యక్తి వద్ద 1.135 కిలోల గంజాయి రూ. 22,000 కొనుగోలు చేసి జమ్మికుంట కు రైలు లో తిరిగి వచ్చి శు క్రవారం నర్సింగాపూర్ లో మద్యం త్రాగే సమయంలో శ్రీనాథ్ కు కాలికి గాయం కాగా వారిద్దరూ పవన్ సాయి ఇంటికి వెళ్లి రాత్రి అక్కడే పడుకున్నారు. శనివారం గంజాయిని కోర్కల్ లో అమ్ముదామని ఘన్ముకుల నుంచి బండి పై కోర్కల్ శివారులోని రెడ్డిపల్లి లో పట్టుకోవడం జరిగిందని తెలిపారు.



### గంజాయి పై ఉక్కుపాదం మోపుతాం

**- సిఐ రవి**

గంజాయిని కొనుగోలు చేసిన విక్రయించిన వారిపై ఉక్కు పాదం మోపి కఠినమైన శిక్షలను అమలు చేస్తామని సీఐ వరంగంటి రవి ఈ సందర్భంగా తెలిపారు. వీణవంక మండల కేంద్రంలో ఇంకా చాలా మంది యువకులు మా నిఘానేత్రంలో ఉన్నారని, వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి చర్యలు మరోసారి చేయాలని ఆలోచన వచ్చిన తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట తిరుపతి పాల్గొన్నారు.



# గ్రూప్ 3 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం లోని జేఎన్టియు కళాశాల గ్రూప్ 3 సెంటర్ను శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఆదివారం, సోమవారం జరిగే గ్రూప్ 3 పరీక్షకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తరగతి గదులను ఎగ్జామినేషన్ రూమ్ లను పరిశీలించారు. పరీక్ష సెంటర్లు తరగతి గదులు హాల్ టికెట్ నెంబర్లు వేయాలని నిర్దేశించిన ప్రవేశ ద్వారాల మాత్రమే అనుమతించాలని ప్రవేశ గేట్ల దగ్గర హాల్ టికెట్ నెంబర్లు బోర్డులను ఏర్పాటు చేయాలని సెంటర్ కేంద్రాల్లో శానిటేషన్ కూడా పూర్తి చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా సజావుగా జరిగే విధంగా అన్నీ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మధు సుధాన్, డిఆర్డిఓ,రఘువరణ్,జేఎన్టియూ ప్రిన్సిపల్ ప్రభాకర్,, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో స్వరూప, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి పునర్నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చేపడుతున్న పునర్ని ర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలో రోగులతో ఆసుపత్రి సిబ్బంది ప్రవర్తించే తీరు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని లేబర్ రూమ్, ఎం.ఐ.సి.యూ, నూతనంగా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను, నూతన నర్సింగ్ కళాశాల కోసం ప్రతిపాదించిన భవనాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట గైనకాలజిస్ట్ హెచ్.ఓ.డి డాక్టర్ అరుణ, ఆర్ఎంఓ అప్పారావు తదితరులు ఉన్నారు.

# అనారోగ్యం బాధతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి గ్రామ శివారులోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గల చెట్టుకు మోత్కూరి శ్రీనివాస్ (55) అనే వ్యక్తి శు క్రవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వకీల్ పల్లె పునరావాస కాలనీ లో శ్రీనివాస్ నివాసం ఉంటున్నాడు. శు క్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రీనివాస్ రాత్రి వరకు ఇంటికి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు తమ బంధువులతో శ్రీనివాస్ ఆచూకీ కోసం గాలించారు. శనివారం తెల్లవారుజామున ముల్కలపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గల చెట్టుకు ఉరివేసుకొని మృతి చెంది కనిపించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత కొంత కాలంగా మోత్కూరి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని, అదే బాధతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కమాన్ పూర్ ఎస్.ఐ కొట్టె ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశ్రామిక రంగంలో సాంకేతిక నిపుణుల పాత్ర కీలకం

## - డాక్టర్ కె. శంకర్



**సూర్య, హుజురాబాద్ రూరల్**

నేటి మారుతున్న ప్రపంచంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతుందని, ఆ రంగానికి సాంకేతిక నిపుణుల పాత్ర కీలకమని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అటల్ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం జరిగింది. ఈ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ సాంకేతిక నిపుణుల యొక్క సేవలు పారిశ్రామిక రంగానికి ఎంతో అవసరము, అధ్యాపకులు సాంకేతిక నిపుణులతో నిరంతరము చర్చించి సమాజంలో ఉన్న సాంకేతిక సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని అన్నారు. పారిశ్రామికవేత్తలకు, శాస్త్రవేత్తలకు విషయ పరిజ్ఞానము చాలా ఉంటుందని, వారి యొక్క విజ్ఞానాన్ని అధ్యాపకులు నేర్చుకొని విద్యార్థులకు బోధించినచో పరిశ్రమకు కావలసిన నైపుణ్యములు కలిగిన విద్యార్థులను తయారు చేయటం సులభం అవుతుందని అన్నారు. ఒక అధ్యాపకుడు వృద్ధిలోకి రావాలంటే బోధన ప్రధానమైనదని, అధ్యాపకుడు ఇటువంటి కార్యశాలలో విషయ పరిజ్ఞానం నేర్చుకొని కొన్ని ప్రయోగాత్మక వివరణలు, విద్యార్థులకు బోధించినచో విద్యార్థుల యొక్క విజ్ఞానము పెరుగుతుందని, చదువు చాలా సులభం అవుతుందని అన్నారు. కార్యశాలలకు హాజరు అయినప్పుడు అధ్యాపకులు, ఎక్స్ పర్ట్స్, లెక్చరర్స్ దగ్గర వారి యొక్క వివరాలు తీసుకొని భవిష్యత్తులో వారిని సంప్రదించి, గొప్ప గొప్ప ప్రాజెక్టులు చేయగలరని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్టార్ట్ అప్, చిన్న పరిశ్రమల స్థాపనలను విరివిగా ప్రోత్సహిస్తున్నదని, అందుకు తగిన ఆర్థిక సహాయము చేస్తున్నదని, ఇటువంటి స్టార్ అప్ మొదలు పెట్టాలంటే అధ్యాపకులు గాని, విద్యార్థులకు గాని ఎక్స్ పర్ట్స్ యొక్క సహాయ, సహకారాలు అవసరము, అందువలన కార్యాశాలకు హాజరైన అధ్యాపకులు ప్రతి ఒక్క ఎక్స్ పర్ట్స్ కాంటాక్ట్ లో ఉండవలెనని అన్నారు. ముఖ్యముగా రాబోయే కాలంలో పర్యావరణ సహిత శక్తి ఉత్పాదనకు పెద్దపీట ఉంటుందని అన్ని విధాల సహాయ సహకారాలు అందుతాయని, విద్యార్థులు అధ్యాపకులు రెన్యూవబుల్ ఎనర్జీ మీద పరిశోధనలు చేయాలని అన్నారు. కళాశాల రిజిస్ట్రార్ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం శాస్త్ర పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం వలన విద్యార్థులకు మరింత సమర్థవంతంగా బోధించి విద్యార్థుల యొక్క ఉన్నతికి కృషి చేయాలని అన్నారు. ఈ వర్క్ షాప్ కో ఆర్డినేటర్ డాక్టర్ యోగేష్ పుండలి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ ను పిలిపించామని, అందరూ అధ్యాపకులకు అర్థమయ్యే స్థాయిలో బోధించారని, అందరికి ఋణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. కొమురయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రించాలని మంత్రికి వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా విద్యార్థులు, యువకుల జీవితాలు నాశనం చేసే డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణకు కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు కు కొత్తపల్లి గ్రామ యువకులు వినతిపత్రం అందజేశారు. వారిలో కళావేన మహేష్ బాలసాని క్రాంతి లెనిన్,కళావేన అశోక్, శిలారపు మహేష్,ఎలాబోతరం మహేష్లు ఉన్నారు.

# సన్నవడ్లు పండించిన రైతులకు బరోసా ఎది...?

**- భారతీయ జనతా పార్టి సినియర్ నాయకులు అరె రమేష్**

**సూర్య, ఇబ్రహింపట్నం**



సన్నవడ్లు పండించిన రైతులకు బరోసా కలిపించటం లేదని ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టి సినియర్ నాయకులు అరె రమేష్ అన్నారు. ఈసందర్భంగా మండలంలోని వేములకుర్తి గ్రామంలో శనివారం భిజెపి నాయకులు కోనుగోలు కేంద్రలను పరిశీలించారు. అనతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సన్నవడ్లు పండిచిన రైతులకు క్వింటాలుకు 5 వందల భోనస్ అందచేస్తమని చెప్పటం మాత్రమే ఉందని,రైతులకు ఎలాంటి విది విదనాలు తెలపటం లేదన్నారు. రైతులు పండిచిన పుర్తి ద్యానంకు భోనస్ అందిచాలని, ఎలాంటి అంక్షలు తరుగు లేకుండా కోనుగోలు చేయ్యాలని డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి శ్రీనివాస్, ఓబిసి మండల అద్యకుడు మాలేపు శ్రీనివాస్, శక్తికేంద్ర ఇంచార్జి కోటగిరి వెంకటస్వామి, గుల్ల నాగరాజు,రైతులు దేశేట్టి రవి,పందిరి పోశయ్య,రెడ్డవేన రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# తేమ 17 శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు**

**సూర్య, మంథని**



మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫైల్స్ వ్యాధిపై అవగాహన అవసరం

**- డాక్టర్ కూరపాటి రమేష్**

**సూర్య, హుజురాబాద్**



ప్రస్తుత తరుణంలో మనుషులను ఇబ్బంది పెడుతున్న ఫైల్స్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన అవసరమని కూరపాటి హాస్పిటల్ డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రపంచ ఫైల్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు ఫైల్స్ వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్ల వల్ల మలబద్ధకం కారణమవుతున్నాయని, వీటివల్ల ఫైల్స్ వ్యాధి ఏర్పడుతుందని అన్నారు. ప్రజలకు ఫైల్స్ సంబంధిత ఇబ్బందులు ఎక్కువ అయ్యాయని, వ్యాధి వచ్చిందని చెప్పుకోడానికి బిడియపడకూడదు అని అన్నారు. డాక్టర్ల సూచన మేరకు ఆహారపు అలవాట్లలో మార్పు చేసుకోవాలని అన్నారు. శస్త్ర చికిత్స అవసరమైతేనే చేయించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ కు బిపి, షుగర్, ఫైల్స్ వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ కూరపాటి రాధిక, డాక్టర్ సుధాకర్, వాకర్స్ అసోసియేషన్ కమిటీ కార్యవర్గం, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

**సూర్య, బోయినపల్లి**



జాతీయ పత్రిక విలేకరుల దినోత్సవం సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి మండలం బురుగుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు,ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాగా నిరంతరం పనిచేస్తారని తెలిపారు. జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బోయిని వేణు యాదవ్, మ్యాన జగదీష్, తాళ్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మోడల్ హైస్కూల్లో అకట్టుకున్న విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లో ప్రపంచ సైన్స్ డే పురస్కరించుకుని విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి నైపుణ్యాలను కనబర్చగా ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్య క్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మహేష్ చంద్ర, ఆదర్శ పాఠశాల రహీంఖాన్ పేట ఉపాధ్యాయులు గుడెల్లి అంజన్న న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వమే పరిశోధనలకు పునాది అని రోజువారి జీవితం ప్రతి ఒక్కరికి సైన్స్ తో ముడిపడి ఉందన్నారు. శాస్త్రీయ పరిశో ధనలో సృజనాత్మకత కలిగి, నూతన ఆవిష్కరణలు బాల శాస్త్రవేత్తలు నుంచే ప్రారంభమవుతాయన్నారు. పాఠ్యాంశాల్లోని విషయాలే కాకుండా నూతన అంశాలతో కొత్తదనం ఉండేలా ప్రయోగాలను ప్రదర్శించేందుకు ఉపాధ్యా యులు విద్యార్థులను ప్రోత్సహించి సైన్స్ పట్ల ఆసక్తి కల్పించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను తొలిగించి మానవ సంక్షేమానికి విజ్ఞానశాస్త్రం ద్వారా పరిష్కారం చూపిస్తాయన్నారు. విద్యార్థుల సృజనా త్మకను, మేధా సంపత్తి వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడుతాయని విద్యార్థులలో సాంకేతిక నైపుణ్య ఆలోచనలను పెంపొందించేం దుకు ప్రతి సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘనీ, బిజూ, మహేందర్, ఎబిన్, రాజేందర్, అగ్రిల్ లతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# మృతిచెందిన పసిపాప మృతదేహానికి పోస్టుమార్టం

**సూర్య, హుజురాబాద్.**

వైద్యుల నిర్లక్ష్యం మూలంగా పుట్టిన పసిపాప మృతి చెందిన ఆరోపణ నేపథ్యంలో శనివారం హుజురాబాద్ కేసి క్యాంప్ వద్ద మృతి చెందిన పసిపాప మృతదేహానికి అధికారులు పోస్టుమార్టం నిర్వహించారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రసవం కోసం గురువారం కల్లెం లక్ష్మి వచ్చిందని పురిటి నొప్పులతో ఆసుపత్రికి వస్తే ఆపరేషన్ చేయకుండా నిర్లక్ష్యంగా వైద్యులు వ్యవహరించడంతో పుట్టిన శిశు మృతి చెందిందని లక్ష్మీ కుటుంబ సభ్యులు ఆరోపించిన నేపథ్యంలో శుక్రవారం రాత్రి హుజురాబాద్ టౌన్ సీఐ తిరుమల్ గౌడ్ కేసు నమోదు చేసుకున్నారు. ఆరోపణలలో నిజా నిజాలు తెలుసుకోవడం కోసం కాగా శనివారం వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ సురేందర్, హుజురాబాద్ తాసిల్దార్ కే కనకయ్య, హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఇతర వైద్య సిబ్బంది, కుటుంబ సభ్యుల సమక్షంలో పసిపాప మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదికను ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని వారు తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**సూర్య, తంగళ్లపల్లి**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20వ తేదీన జిల్లా పర్యటన నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే.ప్రవీణ్ (టోనీ) ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు జె.ప్రవీణ్ మాట్లా డుతూ ఈనెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటు న్నారని, వేములవాడలో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని, ప్రతి గ్రామం, ప్రతి బూతు నుండి స్వచ్ఛందంగా సుమారు వందమంది కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి, ఆరు గ్యారెంటీల అమలును, గత ప్రభుత్వ దోపిడీని ప్రజలకు వివరించి బహిరంగ సభకు జనం తరలివచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, మాజీ సర్పంచ్ పొన్నాల లక్ష్మణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి,చుక్క రాజశేఖర్, కటకం రాజశేఖర్, గుగ్గిళ్ల భరత్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ లింగం రాణి, రెడ్డి పరశురాములు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి పోలీస్ స్టేషన్ లో వ్యక్తి ఆత్మ హత్య యత్నం

## - ఇరువర్గాల మధ్య భూ వివాదమే కారణం

**సూర్య, చొప్పదండి**

ఇరువర్గాల మధ్య నెలకొన్న భూ వివాదం ఓ వ్యక్తి ఆత్మ హత్య యత్నానికి దారి తీసింది. చొప్పదండి పట్టణానికి చెందిన కళ్లేపల్లి ఆనంద్ అనే వ్యక్తి శనివారం చొప్పదండి పోలీస్ స్టేషన్ లో పురుగుల మందు త్రాగి ఆత్మ హత్య యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీస్ సిబ్బంది గమనించి పురుగుల మందు సీసా ను లాక్కొని పడేసారు.బాధితులు కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు సైతం చేశారు. శనివారం సాయంత్రం జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నివాసం ఉండే కళ్లేపల్లి శారద, ఆనంద్ దంపతులకు వారి ఇంటి ప్రక్కన ఉండే వడ్లురి లింగయ్య తో గత కొంత కాలంగా హద్దు రాళ్ళ



వివాదం ఉంది.ఈ వివాదం కారణంగా కోర్టులో కేసు సైతం నడుస్తోంది.ఈ నేపథ్యంలో ఇటీవల పక్కింటి వారు తమ హద్దులోకి వచ్చి హద్దు రాళ్లను తొలగించే ప్రయత్నం చేశారని ఇదే విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఎస్ ఐ ఘటన స్థలానికి వచ్చి విచారణ చేయకుండా సిబ్బంది చెప్పిన విషయాలు నమ్మి తమను ఇబ్బందులకు గురి చేసారని సీపీ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు న్యాయం జరగడం లేదని ఆవేదనతో ఆత్మ హత్య యత్నానికి పాల్పడ్డట్లు బాధితులు తెలిపారు. సీపీ స్పందించి తగిన విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.

**- ఇద్దరి పై కేసు నమోదు చేసాం: ఎస్ ఐ అనూష**

భూ తాగాదా విషయంలో కళ్లేపల్లి ఆనంద్, వడ్లురి లింగయ్య ఇద్దరు పరస్పరం ఫిర్యాదు చేశారని ఇద్దరి పై కేసు నమోదు చేశామని ఎస్ ఐ అనూష వివరణ ఇచ్చారు.తాము ఎవరికీ అనుకూలంగా వ్యవహారించలేదని తెలిపారు.ఆత్మ హత్య యత్నం సమయంలో తాను స్టేషన్‌లో లేనని పిఎస్ లో ఏమి జరిగిందో తెలియదన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయ పేరెంట్స్ కమిటీ మెంబర్ గా కాయితి శంకర్

**సూర్య, రాయికల్**



చొప్పదండి నవోదయ విద్యాలయంలో శనివారం ప్రిన్సిపాల్ మంగతాయారు అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ మెంబర్ ఎన్నికలు నిర్వహించగా రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను పేరెంట్స్ కమిటీ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఎన్నికైన శంకర్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పేరెంట్స్ అభినందించారు.

# ఫర్టిలైజర్ డీలర్స్‌కు అవగాహన కార్యక్రమం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో ఫర్టిలైజర్ డీలర్లకు శనివారం ఎస్సై ప్రశాంత్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ పురుగుమందులు కేవలం రైతులకు మాత్రమే విక్రయించాలని, భూమిలేని రైతులకు, అనుమానాస్పద వ్యక్తులకు విక్రయించవద్దని సూచించారు.నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్టీలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

# శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల వంటకాలతో ఫుడ్ ఎగ్జిబిషన్ చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి తను తీసుకొచ్చిన ఫుడ్ యొక్క లక్షణాలను, దానిలో ఉండే విటమిన్స్ ని, ఆ ఫుడ్ తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను చాలా క్లుప్తంగా వివరించారు. దాదాపు 116 రకాల ఫుడ్స్ ని ఎగ్జిబిట్ చేశారు. మన తెలంగాణ వంటకాలు అయిన సర్వపిండి, జొన్న రొట్టెలు, చికెన్, మక్క గారెలు, సాంప్రదాయ వంటకాలను చాలా చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్,ఏ.వో ప్రతాపరెడ్డి ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గూడూరి ఉమాదేవి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత మాధవ్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచులు సంబ లక్ష్మీరాజం, ప్రేమ్ సాగర్ రావు తదితరులు ఉన్నారు.

# పరామర్శ

**సూర్య గన్నేరువరం**



ఇటీవల గుండ్లపల్లి లో అనారోగ్యంతో మరణించిన జుట్టు మల్లయ్య కొడుకు జుట్టు సాయికిరణ్ మరణించినందున వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ పరామర్శించి మనోధైర్యాన్ని నింపినారు.ఈ కుటుంబానికి ఉండడానికి కనీసం ఇల్లు కూడా లేదు నిరుపేద కుటుంబం ఈ కుటుంబానికి ఉండడానికి ఒక ఇల్లు మంజూరు ఇవ్వాలని జిల్లా అధికారులను ప్రభుత్వాన్ని దయతో కోరుతున్నాం అని అన్నారు. యువ నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పరిసరాం గౌడ్ బీజేవైఎం నాయకులు బోయిని హరీష్ కొంకటి గణేష్ వారి వెంట ఉన్నారు.

# అల్ఫోర్స్ టైనీ టాట్స్ విద్యార్థి రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



చెస్ క్రీడకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని మరియు మేధస్సును పెంపొం దించే క్రీడగా అభివర్ణిం చడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటుంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అథితిగా హజరై మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కలుగు తుందని తద్వారా రోజు వారి కార్యక్రమాలను చాలా ఉత్సహంగా ఉత్తేజం గా నిర్వర్తించి విజయం సాధించగలుగుతామని వారు తెలిపారు.ఈ క్రమం లో ఇటీవల రాష్ట్ర రాజధాని హైద్రాబాద్లో నిర్వహించినటువంటి ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి కే. సుప్రీత్ (10వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచి పతకం కైవసం చేసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని అభివర్ణిస్తూ జాతీయ స్థాయిలోనూ సంచలనాత్మక విజయాన్ని నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర క్రీడకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శుభాభినందనలు తెలియజేసారు.

# పిచ్చి కుక్క కోసం గాలింపు చర్యలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

మండలంలో ఓ పిచ్చి కుక్క హల్ చల్ చేస్తూ అడ్డొచ్చిన వారిపై దాడికి దిగి స్వైర విహారం చేస్తున్న క్రమంలో మూడు గ్రామాల సిబ్బంది పిచ్చి కుక్క కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ఉదయం 10గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నారాయణపూర్, రాగట్లపల్లిలో 6గురిని గాయపరిచి రాత్రి మండల కేంద్రంలో జరిగే వేణుగోపాల స్వామి రథోత్సవంలో ఉన్న జనం మధ్యకు చేరింది. జాతరలో అడ్డొచ్చిన వారిపై అమానుషంగా దాడి చేయగా ఏకంగా 14 మందికి గాయాలయ్యాయి. మొత్తంగా 20 మంది కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రాథమిక చికిత్స తీసుకొని తదనంతర చికిత్స కోసం బాధితులను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మూడు గ్రామాల సిబ్బంది ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ పిచ్చి కుక్క ఇంకా చిక్కలేదని అధికారులు తెలిపారు.

# త్వరలో పిఏసిఎస్ లో నిత్యావసర సరుకులు, జన ఔషధి కేంద్రం ఏర్పాటు

**సూర్య, చొప్పదండి**



సహకార వారోత్సవాలలో భాగంగా శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిలో సంఘ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం దేశంలోనే మంచి గుర్తింపు పొందిందని దీనికి సహకరించిన పాలకవర్గం రైతులకు,సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘంలో కేవలం అప్పులు ఇచ్చి వసూలు చేయడమే కాకుండా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తామని, రైతులకు అవసరమైన నిత్యావసరాలు పప్పులు, పసుపు, మిర్చి తదితర సామానులు ప్యాక్ చేసి సంఘం నుండి త్వరలోనే అందించడం జరుగుతుందని దీనికి సంబందించిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు, అలాగే ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రం అతి త్వరలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు మాట్లాడుతూ రైతులు సహకార సంఘం అంటే తమదిగా భావించి సంఘం అందించే అన్ని రకాల సేవలు పొందాలని అవసరమైన సేవల గురించి అడిగి పాలకవర్గానికి సూచించి తగు సేవలు అందుకోవాలని తెలిపారు. సంఘ సభ్యుల డిపాజిట్లు ఇతర బ్యాంకులలో కాకుండా సహకార సంఘం లోని పొదుపులు చేసుకోవాలని సూచించారు. ఇతర బ్యాంకుల కంటే సహకార సంఘంలో వడ్డీ ఎక్కువగా లభిస్తుందని తెలిపారు. రైతులు కేవలం వరి పంటనే కాకుండా పప్పు దినుసులు, ఇతర పంటల వైపు మొగ్గు చూపాలని ఆధునిక పద్ధతుల ద్వారా సాగుచేసి అధిక మొత్తంలో లాభాలు పొందాలని సూచించారు. కేవలం వ్యవసాయమే కాకుండా వ్యవసాయ అనుబంధాలైన పాడి, కోళ్ల పెంపకం కూరగాయల పంటల సాగు ఇతరత్రా వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు రైతులు మారాలని అప్పుడే అధిక లాభాలు గడించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా సహకార అధికారి ఇంద్రశేనారెడ్డి, సంఘం ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్,డైరెక్టర్ లు ఆనంద్ రెడ్డి, నాంపల్లి మల్లయ్య, లంబు రాజీ రెడ్డి, సత్తు నరసయ్య మంగళారపు మల్లారెడ్డి, దుర్గం పద్మ ,బండారి కొమురయ్య, కళ్లెం లక్ష్మారెడ్డి ,కార్యదర్శి కళ్యాణ్ తిరుపతిరెడ్డి సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కబడ్డీ జట్టుకు నంబర్ వన్ జట్టుగా పేరు తీసుకురావాలి

**- క్రీడాకారులకు అన్ని విధాలా అండగా ఉంటా**

**- జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ నంబర్ వన్ జట్టుగా పేరు తీసుకురావాలని కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కబడ్డీ క్రీడాకారులకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని పేర్కొన్నారు.శనివారం ఉదయం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ కోచింగ్ ను వెలిచాల రాజేందర్ రావు పరిశీలించారు. క్రీడాకారులతో మాట్లాడారు. సౌకర్యాల కల్పన, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కబడ్డీ మ్యాట్, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు రాజేందర్ రావు కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కబడ్డీ మ్యాట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇండోర్ స్టేడియం గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టుకు క్రీడాకారులందరూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ కనబరుస్తూ రాష్ట్రంలోనే కరీంనగర్ జట్టుకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా కష్టపడాలని పేర్కొన్నారు. ఇటీవల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఖమ్మం లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు మూడోస్థానం సాధించడం పట్ల రాజేందర్ రావు క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు నంబర్ వన్ గా నిలిచేలా క్రీడాకారులంతా కృషి చేయాలని సూచించారు. కబడ్డీ క్రీడాకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏ ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని రాజేందర్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అమిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్నేని సంపత్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, సుధాకర్, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిబి రహిత జిల్లాగా మార్చడానికి కృషి

## - డాక్టర్ రవీందర్ రెడ్డి



**సూర్య, హుజురాబాద్**

జిల్లాను క్షయ (టీబి) రహిత జిల్లాగా మార్చడానికి వైద్యులు ప్రజల సహకారంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో క్షయ నివారణ విభాగం, టీబి అలర్ట్ ఇండియా - ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్, చెల్పూర్ పిహెచ్సి వైద్యాధికారి ఆధ్వర్యంలో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాధి తగ్గించుకునే అవకాశాలు, చికిత్స పద్ధతులు గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని అన్నారు. క్షయవ్యాధి తీవ్రమైన వ్యాధిగా ప్రస్తుతం లేదని, చికిత్స ద్వారా దానిని తగ్గించుకోవచ్చని అన్నారు. మొదట క్షయ వ్యాధి అంటే భయం ఉండకూడదని, డాక్టర్ల సలహా, సూచనల మేరకు మందులు వాడితే తగ్గుతుందని అన్నారు. క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని, లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదని, వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. అనంతరం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని, మంచి ఆహారం తీసుకోవాలని, వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం కొరకు హెల్త్ సబ్ సెంటర్ వారీగా పిహెచ్సి సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇచ్చారు. చెల్పూర్ పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మధు మాట్లాడుతూ శిక్షణ పొందిన వారితో గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధి నుండి విముక్తులను చేయడం జరుగుతుందని అన్నారు. ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిండ్లవాడ సబ్ సెంటర్ డాక్టర్ జరీనా, హుజురాబాద్ టియు ఎస్టిఎస్ శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, విజేందర్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సమ్మయ్య, సత్యం, నిశాంత్, గీతాంజలి, టిబి అలెర్ట్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

## సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి

### - ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య వెల్గటూర్**



సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నా నాన్ను ఆశీర్వాదించి ఎమ్మెల్సీ గా భారీ మెజారిటీ తో గెలిపించాలని పట్టా భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కోరారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య మోడల్ స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన పట్టా భద్రుల ఓటరు అవగహన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు.నన్ను ఎమ్మెల్సీ గా 317జీవో పై పోరాటం, కేంద్రియ మోడల్ స్కూల్ పాఠశాల, మహాత్మా జ్యోతి భా పూలె పాఠశాల ఉపాధ్యాయుల జీతాలను సొసైటీ ద్వారా కాకుండా ట్రెజరీ ద్వారా,కొత్తగా ఉద్యోగంలో జాయినింగ్ వాళ్ళ పదవి కాలం సంవత్సరం కాకుండా ఐదు సంవత్సరాలకు ఒక్కసారి రెన్యూవల్ చేసే విదంగా కృషి చేస్తానని, ఎమ్మెల్సీ గా ఎన్నికైన వెంటనే ప్రభుత్వం కొట్లాడి హెల్త్ కార్డు, భీమా సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.మీ హామీల అమలు కై అవసరమైతే ట్యాంకు బండు దగ్గర ధర్నా లు చేస్తానని అన్నారు.ఆయన కు మద్దతుగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఆశీరెడ్డి, అనంతరెడ్డి హరిత,నందయ్య, కృష్ణప్రసాద్, దొరిశెట్టి మల్లేశం, బిడారి సతీష్, ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం మహాసభను విజయవంతం చేయాలి.

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 19, 20 తేదీలలో నిర్వహించే సిపిఎం మహాసభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. శనివారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభల సందర్భంగా కర పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా 3 వ మహాసభ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామని సిపిఎం పార్టీ పేదల కొరకు పోడు భూముల , హమాలి కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేశామని ఈ కార్యక్రమాన్ని కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాసం సురేష్ ,ఎగదండి లక్ష్మణ్,ఎడవెల్లి శంకర్ ,ఎర్రవెల్లి రవి , దాస్ ,కాదాసు సుధాకర్, ఎర్రవెల్లి రాజు,ఎగదండి పూర్ణ,ఎర్రవెల్లి మహేష్, కాయితి కర్ణాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## పర్సనల్, సివిల్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లోని అన్ని పర్సనల్ విభాగం అధికారులతో సివిల్ విభాగం అధికారులతో జనరల్ మేనేజర్ (పర్సనల్, ఐఆర్%ు%పిఎం) కవితా నాయ ుడు, సివిల్ జనరల్ మేనేజర్ టి.సూర్యానారాయణ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అన్ని ఏరియాల కాంట్రాక్టర్ల ఉద్యోగుల జీతాల ఖాతాలు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ కు మార్పిడి స్థితిని సమీక్షించ డానికి, కాంట్రాక్టర్ల ఉద్యోగుల గైరు హాజరు లేకుండా తీసుకోవలసిన చర్యలు, సంబంధిత విషయాలను చర్చించి ఏరియాలోని సమస్యలను తెలుసుకొని తగు విధమైన పరిష్కారాలను తెలిపారు. ఏరియా డిజిఎం (పర్సనల్) %ు% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఏరియాలోని సమస్యలను తెలియజేశారు. ఈ సమావేశములో సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వంశీధర్ పాల్గొన్నారు.

## నేడు ప్రజా వంచన నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

6 గ్యారెంటీలతో పాటు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీ.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా వంచన నిరసన ప్రదర్శన ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ తెలియజేశారు. ఈ ప్రజా వంచన నిరసన ప్రదర్శన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## పద్మనాయక వెలమ సంక్షేమ మండలి అధ్యక్షునిగా అయిల్నేని సాగర్ రావు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పద్మనాయక వెలమ సంక్షేమ మండలి అధ్యక్షునిగా అయిల్నేని సాగర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2007 సంవత్సరం తర్వాత దాదాపు 17 సంవత్సరాల కాలంలో సింగిల్ నామినేషన్ తో అధ్యక్ష పదవి దక్కించుకున్న అయిల్నేని సాగర్ రావు కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.




## కంఫర్ట్ పాఠశాల ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ ఆవరణలో గోదావరిఖనికి చెందిన దంత వైద్యశాల శ్రీకాంత్ డెంటల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం. 10 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో కమాన్ పూర్ పరిసర ప్రాంత ప్రజలు వచ్చి దంత పరీక్షలు చేయించుకోవడం జరిగింది. తల్లిదండ్రులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. వైద్య బృందం సునీల్, మోహన్, వెంకటేష్ డా.రేణుక, డా.సిరి చందన, డా.ప్రహర్ష, సంధ్యలు పిల్లలకు, తల్లి దండ్రులకు పరీక్షలు చేసి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అర్నకొండ వినయ్ కుమార్, సౌమ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వేగవంతంగా సమగ్ర సర్వే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతం అయ్యింది. ప్రభుత్వం కుల గణన, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తోంది. ఈ క్రమంలో రామగిరి మండలం లో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర్వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మణ్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.

### - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా సన్న వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ 5 వందల బోనస్ అందిస్తున్న చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఇలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కాంటాలు జరుగుతున్నాయన్నారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, రైతులు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాల్లో వరి ధాన్యం తూకాలను ఆయన హమాలీలను, రైతులను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట యాదగిరి శ్రీనివాస్, సునీల్ రావు, తదితరులున్నారు.



# అందరిని వంచించి మోసం చేసిన కాంగ్రెస్

## -బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేశి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సంవత్సరకాలం పరిపాలనలో అందరిని వంచించి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని రామగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శంకేశి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మ్యాదరబోయిన కుమార్ లు అన్నారు. శనివారం మండల కేంద్రం లో కాంగ్రెస్ ప్రజా వంచన దినాలు పై కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 అంశాలతో అలవికాని హామీలిచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇంటింటికి బాండ్ పేపర్ల మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు సంతకాలు చేసి ఏడాది పూర్తి కావస్తున్నా మాట నిలబెట్టుకోలేదని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2500/- ఇస్తా అని రూ.500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, మహాలక్ష్మి పేరుతో కేవలం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలను వంచించిందన్నారు. రైతుభరోసా పేరుతో రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు పెట్టుబడి సాయం రూ.10వేలకు బదులు రూ.15 వేలకు అదనంగా కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12



వేలు, రైతు పండించిన ప్రతి పంటకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామని టోకరా ఇవ్వడమే కాకుండా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబందుకు ఎగనామం పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సగం మందికి కూడా మాఫీ చేయకుండా మొండి చేయి చూపించి రైతులను నట్టేట ముంచిండని, యువ వికాస్ పేరుతో ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్య భరోసా కార్డు అందిస్తానని ఉన్న గురుకులాలకు సౌకర్యాలు కల్పించక విద్యార్థులను నరకయాతనకు గురి చేస్తుండగా విషాహారం తిని ఇప్పటికే సుమారు 35 మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పేరుతో ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని ఎంపీ ఎన్నికలకు ముందు ఇందిరమ్మ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించి ఇప్పటికీ అమలు చేయక ఇప్పుడిస్తా అప్పుడిస్తా అంటూ నిరుపేదల ఆశలపై నీళ్లు చల్లుతున్నారని, గృహ జ్యోతి పేరిట ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితం అని ఊరించి ఆచరణలో విఫలమయ్యారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఆసరా పింఛన్లు రెట్టింపు చేస్తామని వృద్ధులను, వితంతువులను, వికలాంగులను నమ్మబలికి ఎన్నికలయ్యాక హామీని మరిచి మోసం చేసారని, కల్యాణలక్ష్మి పథకానికి అదనంగా తులం బంగారం ఇస్తామని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం పేరిట రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని, నిరుద్యోగులకు రూ.4వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, నిరుద్యోగులకు మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని, ఉద్యమకారుల కుటుంబాలకు రూ.25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని ఆశ పెట్టి మోసగించి అధికారం చేజిక్కించుకుందన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్-02 వ తేదీన ప్రజా వంచన దినాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గాజుల ప్రసాద్, బాద్రపు ప్రశాంత్ రావు, కామ శ్రీనివాస్, రోడ్డ శ్రీనివాస్, బడికెల శ్రీనివాస్, సయిండ్ల సత్యనారాయణ, పుల్లెల్ల కిరణ్, మేడగోని రాజన్న, ఆసం తిరుపతి, సుంకరి మహేష్, సల్పాల సదానందం, ఆరు యాదవ్, బత్తిని ప్రశాంత్, అశోక్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పట్టారు.... కొలువులు కొట్టారు

## - గ్రూప్ 4 లో మెరిసిన ధర్మారం యువకులు

## - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**సూర్య కోనరావుపేట**



ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న యువకులు పట్టుబట్టి గ్రూప్ 4 కొలువులు సాధిం చారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన కొయ్యటి మనోజ్ ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్జిటిగా ఎంపికై వీర్నపల్లి మండలం కేంద్రంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. గురువారం వెలువడిన గ్రూప్ 4 లో ఎంపికై మున్సిపల్ శాఖలో అసిస్టెంట్ అకౌంటెంట్ గా ఎంపికయ్యాడు. మనోజ్ గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని ఆ దిశగా ముందడుగు వేస్తున్నాడు. ఇటీవల గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాడు. మనోజ్ కష్టపడి రెండు ఉద్యోగాలు సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. అలాగే గ్రామానికి చెందిన ఎర్రం సాగర్ జగిత్యాల జిల్లా రాయికల్ పిఎస్ లో సివిల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల వెలువడిన గ్రూప్ 4 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్ గా నిలిచి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపిక అయ్యాడు. ఉద్యోగం చేస్తూనే మరో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. పంచాయతీ సెక్రెటరీ ఉద్యోగాన్ని కూడా సాధించాడు.సాగర్ కూడా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నాడు.అలాగే పొన్నం సింధూజ కూడా గ్రూప్ 4 ఫలితాల్లో వార్డ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించారు.ఉద్యోగం సాధించిన అభ్యర్థులను గ్రామస్తులు అభినందించారు.అలాగే వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కదిరె అరుణ్,బైరగోని సందీప్ (ఫైర్ కానిస్టేబుల్), మారుపాక బాలకృష్ణ (సివిల్ కానిస్టేబుల్) గా ట్రైనింగ్ తీసుకుంటూనే గ్రూపు 4 లో ఉద్యోగాలు సాధించారు. గ్రామంలో ముగ్గురు యువకులు గ్రూప్ 4 ఉద్యోగాలు సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాటమయ్య రక్షణ కవచం కిట్లను జాగ్రత్తగా వాడాలి

## - మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ గౌడ్

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామములో పడాలశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి గీత కార్మికుడికి (ఎక్స్ ఎల్) మోపెడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క కల్లుగీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కవచం కిట్లు అందజేయాలని కోరారు.అన్ని గ్రామాల్లోని కల్లుగీత కార్మికులను గుర్తించి కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీలో జాప్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన అందజేయాలని వారు కోరారు. అన్ని గ్రామాల్లో కాటమయ్య రక్షణ కవచం వాడే పద్ధతి పై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.తాడిచెట్టు పై నుండి పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన కల్లుగీత కార్మికులకు 10లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో చాలామంది భాదిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా అందలేదని వెంటనే పాత బకాయిలను విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి అందులో తాటి ఈత వనాలను ఏర్పాటు చేయాలని, అందుకు బోర్లు వేసేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని శ్రీనివాస్ కోరా రు. కాటమయ్య రక్షణ కవచాల కిట్లను తీసుకున్న కల్లుగీత కార్మికులు అందరూ వినియోగించాలని ఎవరు నిర్లక్ష్యంగా వదిలివేయవద్దని శ్రీనివాస్ చెప్పారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - రుణమాఫీ రైతు భరోసాపై ప్రతిపక్షాల అనవసర రాద్ధాంతం

## - గత ప్రభుత్వ హయాంలో రుణమాఫీకి 5 యేండ్లు పట్టింది

**సూర్య జగిత్యాల**



రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 15వ వార్డు లో శనివారం వరలక్ష్మి మహిళా సం ఘం (మెప్మా)ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే ప్రభుత్వం రేవంత్ రెడ్డీ ప్రభుత్వం అన్నారు. రుణ మాఫీ ,రైతు భరోసా పై ప్రతి పక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు గత ప్రభుత్వం లో రుణ మాఫీకి 5 ఏండ్లు సమయం పట్టింది అన్నారు. సన్న వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇస్తున్నాం.రైతులను రుణ విముక్తి చేయటం కోసమే 18 వేల కోట్ల తో రుణ మాఫీ అమలు చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ ను ఉపయోగం లోకి తీసుకురావడం జరిగిందని, పెద్ద ఎత్తున హోల్ సేల్ మార్కెట్ కు అడ్డాగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున్, ఏ వో శ్రీనివాస్,టిఎంసీ రజిత,కౌన్సిలర్ లు, రైతులు ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయ చైర్మన్ కు సన్మానం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్లా జిల్లా గ్రంధాలయ చైర్మన్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్,హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సన్మానించారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ డిపార్మెంట్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణను రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ నాయీమా నాసారి,జిల్లా చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్,వైస్ చైర్మన్ కొండాపురం వెంకట్ రెడ్డి,సీనియర్ న్యాయవాది ధర్మేందర్,కన్వీనర్స్ వివేక్ అనిల్,జాయింట్ కన్వీనర్ రాగుల కర్ణాకర్, అన్సర్ అలీ,కడగండ్ల తిరుపతి,రాజురి రమేష్,జెట్టి శేఖర్,బొద్దుల రాజేష్,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో అధ్యక్షుడు పై అవిశ్వాస తీర్మానం

**సూర్య జగిత్యాల**



సారంగాపూర్ మండలంలోని కొన పూర్ ప్యాక్స్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి సంఘంలో సభ్యులకు సమాచారం లేకుండా అవకతవకలు పాల్పడున్నారని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ కు కోనాపూర్ సింగిల్ విండో ఉపాధ్యక్షురాలు గంగాధరి మంగమ్మ ఆధ్వర్యంలో తొడేటి శేఖర్ గౌడ్, మసర్తి దుబ్బయ్య, సామల గంగాధర్ , బానోతు శాంతమ్మ, అక్కినేని రాజవ్వ, పంగ లక్ష్మి,పంగరెడ్డి, బుచ్చిరెడ్డిలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ విండో సంఘంలోని సేవింగ్స్ ఖాతా నుండి సహకార సంఘ డైరెక్టర్లకు తెలియకుండా ఎలాంటి తీర్మానం లేకుండా సంఘము నుండి పెద్ద మొత్తంలో డబ్బులు విత్ డ్రా చేసుకున్నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. సంఘ భవన నిర్మాణంలో భారీగా అవకతవకలు జరిగాయని డైరెక్టర్లకు తెలియకుండా ఇష్టారాజ్యంగా నిధులు దుర్వినియోగం చేసినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. కోనాపూర్ సింగిల్ విండో అధ్యక్షులుగా గురునాథం మల్లారెడ్డి ఎన్నికైన నాటి నుండి సంఘ సభ్యులకు ఎలాంటి వివరాలు తెలపడం లేదని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.

# నేడు మాల, అనుబంధ కులాల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా మాల, మాల అనుబంధ కులాల ఆత్మీయ సమ్మేళనం జగిత్యాలలో శివ సాయి రెసిడెన్షియల్ హాల్లో నవంబర్ 17 ఆదివారం నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ న్యాయవాది నకుమల్ల లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, రాష్ట్ర మాల జేఏసీ నాయకులు మందల భాస్కర్ లు పాల్గొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండలాల మేధావులు, నాయకులు, రాజకీయ నాయకులు, మహిళలు, కవులు, కళాకారులు, నిరుద్యోగులు, అన్ని మాల కుల సంఘాల నాయకులు హాజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ నకుమల్ల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు కారంగుల వసంతరావు. చిత్తారి ప్రభాకర్, మ్యాదరి శ్రీహరి, ఉరుమడ్ల లక్ష్మణ్, రాజయ్య, ముఖ్య సలహాదారులు బొల్లం విజయ్, మద్దెల నారాయణ, రాజేష్ ప్రవీణ్, గిద్దె శంకర్, కంటే అంజనేయులు కొప్పుల వెంకటరమణ, జిల్లా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

# నిరుపేదకు గ్రూప్-4 ఉద్యోగం...రూ.5 వేల ఆర్థిక సహాయం

## -సన్మానించిన రేండ్ల దంపతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామనికి చెందిన పందిళ్ళ శ్రీధర్ కు గ్రూప్-4 ఉద్యోగం లభించింది. నాయి బ్రాహ్మణ కులానికి చెందిన పందిల్ల .శ్రీనివాస్- లక్ష్మి లు కుమారుడు శ్రీధర్.శ్రీనివాస్ గత 30 సంవత్సరాలుగా క్షవరశాల నడిపించుకుంటున్నాడు. ఈ కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న, అలనాటి పరిస్థితుల నుంచి పట్టుదలతో చదివి పందిల్ల శ్రీధర్ ఇటీవల గ్రూప్-4 పరీక్షలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకుడు రేండ్ల శారద-కుమారస్వామి లు వారి స్వగృహంకు వెళ్లి, శ్రీధర్ ను శాలువాతో సన్మానించి,రూ. 5000/- ఆర్థిక సాయం అందించారు. అనంతరం రేండ్ల శారద-కుమారస్వామి మాట్లాడుతూ శ్రీధర్ చిన్నప్పటి నుంచె ఎంతో కష్టనష్టాలను ఎదుర్కొని, ఆర్థికంగా కూడా ఎన్నో కష్టాలు అనుభవించు కుంటూ కూడా కష్టపడి చదివి ఈరోజు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం మామూలు విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి రాజయ్య, రాపెల్లి మొండయ్య, తోట గోపాల్, సైడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# రామగుండం బల్దియాలో మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ

## -రూ.1.04 కోట్ల తో కొత్త పారిశుద్ధ్య వాహనాలు -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని:**
.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగ్గా నిర్వహించేందుకు కోటి ఐదు లక్షల రూపాయల వ్యయంతో కొత్త వాహనాలను కొనుగోలు చేసినట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన పారిశుధ్య వాహనాలు, సామాగ్రిని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింతగా మెరుగుపరిచేందుకు 5 ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, 8 ఇతర భారీ వాహనాలు, 70 త్రిబుల్ లిట్టర్ బిన్స్, 100 రెండు చక్రాల బారోలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. నూతనంగా



కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు, సామాగ్రి వినియోగిస్తూ నగరం పరిధిలో పారిశుధ్య నిర్వహణ పెంచాలని అన్నారు. రామగుండం నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య విభాగాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేశామని, గతంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టామని వివరించారు. జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో నగరంలో స్పష్టమైన మార్పు తీసుకువస్తామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా చాలా అవసరమని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని, అధికారులతో సహకరించాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే పారిశుధ్య సిబ్బందితో పాటు మనము మన వంతు పాత్ర పోషించాలని అన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకునే విధంగా నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, బయట చెత్త వేయకుండా సంబంధిత సిబ్బందికి మాత్రమే అప్పగించాలని రాజ్ ఠాగూర్ ప్రజలకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. 8వ కాలనీ లోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్జీ-2 ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత పై ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓసీపీ-3, వకీల్ పల్లి గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై యంత్రాల పనితీరు, విడి భాగాలు, పని స్థలాలు తదితర విషయాలు చర్చించారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఏరియా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం ఏం.రాముడు, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీల్ పల్లి గని ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, వర్క్ షాప్ డీజీఎం ఎర్రన్న, సివిల్ డిజిఎం ధనుంజయ్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్, డీజీఎంలు విజయ కుమార్, జనార్ధన్, ఎస్ఇ సిహెచ్పిపీ సదానందం, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, పవర్ సిస్టమ్ ఎస్ఇ నర్సింహులు, వకీల్ పల్లి గని మేనేజర్ రవి కిరణ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, వరప్రసాద్ రావ్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**సూర్య రాయికల్**



రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి,ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని తహసీల్దార్ మమ్మద్ అబ్దుల్ ఖయ్యూం అన్నారు.శనివారం రాయికల్ మండలంలోని రామారావుపల్లె గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యం కు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందెందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.రైతులు పండించిన తమ ధాన్యంను దళారులకు అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్ చక్రవర్తి,ఆర్ఐ పద్మయ్య,ఐకెపి సిసి గంగమణి,ప్రజాప్రతినిధులు, నాయకులు,రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ పైశాచిక దాస్టికానికి నిలువెత్తు నిదర్శనమే నేరెళ్ల ఘటన

**- కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పైశాచిక దాస్టికానికి నిలువెత్తు నిదర్శనంగా నేరెళ్ల ఘటన నిలిచిన సంగతి కేటీఆర్ మర్చిపోవద్దని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ను చూస్తే నవ్వాలో ఏడువాలో అర్థం కావడం లేదని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత మతిభ్రమించి కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆరోపించారు.10 సంవత్సరాల పాలనలో ఆయన నియోజకవర్గంలో ఏ విధంగా అరాచకాలు జరిగాయో నేరెళ్ల ఘటన నిదర్శనం అన్నారు.నేరెళ్ల ఘటన దేశాన్ని కుదిపేసిందని ఈ విషయం కేటీఆర్ మరిచిపోవద్దని అన్నారు.పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కాస్ కక్కుతూ కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి అధికారం ఎక్కాలని దుర్బుద్ధితో కేటీఆర్ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పూనుకుంటు న్నాడని కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య,సూర దేవరాజు,నేరెళ్ల శ్రీకాంత్, కుడిక్యాల రవికుమార్,కోల హరీష్,పెంట బాలయ్య,గుండ్లపల్లి గౌతం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసికెత్తిపోయారు


**సూర్య సిరిసిల్ల టౌన్**



పాలమూరు జిల్లాలో రైతులు ఏవిధంగా తిరగ బడ్డారో రాబోయే రోజుల్లో రాష్ట్రము మొత్తం ఇదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తుందని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుంకపాక మనోజ్ మాట్లాడుతూ పది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని అసలు రాష్ట్రంలో పాలన ఉందా లేదా అన్న సందేహం వస్తుందన్నా రు.నాడు పాలమూరులో వలసలను నియంత్రిం చేందుకు కేసీఆర్ సర్కార్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు.అక్కడి ప్రజలు వ్యవసాయాన్ని పండగల చేసుకుంటున్న తరుణంలో ఫార్మసిటీ పేరుతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తుందన్నారు. మళ్లీ పాలమూరు ప్రజలు వలసలు పట్టే ప్రమాదం ఉందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మెట్ట రాజు,మునీర్,కత్తెర వరుణ్ కుమార్,మన్సూర్, ఇమ్రాన్,షకీల్,సోను పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో గోవిందుల రాజయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద 163, 144 సెక్షన్ పాటించాలి

**- వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్**

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకువేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రూప్-3 రాత పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుందని వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ కుండా ఉండాలని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ సెక్షన్ నియమాలు పాటించాలని కోరారు.

# అనుమతులు లేకుండా ఫెస్టిసైడ్ వ్యాపారాలు నిర్వహించరాదు

**- వేములవాడ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ - ఫెస్టిసైడ్ వ్యాపారులతో సమావేశం**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణ పరిధిలో అనధికారంగా ఫెస్టిసైడ్ వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని వేములవాడ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ హెచ్చరించారు. పెస్టిసైడ్స్ దుకాణాల వ్యాపారులతో శనివారం వేములవాడ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వ్యాపారులు అనధికారికంగా ఎలాంటి లైసెన్స్ లు లేకుండా వ్యాపారాలు నిర్వహించరాదని సూచించారు. దుకాణాలలో నకిలీ విత్తనాలు, ఎరువులు, కాలం చెల్లిన హానికరమైన మందులు అమ్మవద్దని, ఎవరైనా నియమ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో శనివారం వేములవాడ పట్టణ పరిధిలో పలువురుకి మంజూరు అయిన 13 లక్షల విలువ గల 41 ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని వేస్తుందని. ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురి కి ఎల్ ఓ సి లను అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు..

# డాక్టర్ లీలా శిరీషకు ఘన సత్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలిగా డాక్టర్ లీలా శిరీష ఎన్నికయ్యారు .సిరిసిల్ల జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ లీల శిరీష ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా లీలా శిరీష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ ను ఘనంగా సత్కరించారు. మొదట కేక్ కట్ చేసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లీలా శిరీష మాట్లాడుతూ రెండు సంవత్సరాల పదవీకాలంలో వైద్య పరంగా డాక్టర్లకు ఎటువంటి సమస్య వచ్చిన అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు,స్వచ్ఛంద కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్జీ-2 జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన బండి.వెంకటయ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందించి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్జీ-2 ఏరియాకు ఉత్పత్తి, ఉత్పాదకత సాధనకు సంభంధించి భూసేకరణ, తదితర విషయాలపై చర్చించారు. నూతనంగా ఎస్ఓటు జీఎం గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఏం.రాముడు పరిచయం చేసుకున్నారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత ఉన్నారు.